నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 142

ఆదివారం | 17 మార్చి 2024 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ నవమి రా.11.25, అశ్వని ఉ.7.17 వర్జ్యం తె.3.31 నుండి 5.03 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి మ.11.33 నుంచి 1.17 వరకు




## పిఠాపురంలో జరగబోయేది ఇదే : వైసీపీ అభ్యర్థి వంగా గీత




విజయవాడ : ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఈసారి ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న స్థానం పిఠాపురం. ఎందుకంటే, గత ఎన్నికల్లో రెండు చోట్లా ఓడిపోయిన జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి పిఠాపురం నుంచి బరిలో దిగుతున్నారు. అయితే, పిఠాపురంలో పవన్ పై వైసీపీ అభ్యర్థిగా కాకినాడ ఎంపీ వంగా గీత పోటీ చేస్తున్నారు. ఆమె తన విజయంపై ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ, జగన్ సుపరిపాలన తనను గెలిపిస్తుందని అన్నారు. నన్ను పిఠాపురం వైసీపీ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేతలు, కార్యకర్తలు, అభిమానుల సాయంతో వైసీపీ తప్పకుండా పిఠాపురంలో విజయం సాధిస్తుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రతి అభ్యర్థికి ప్రత్యర్థి అభ్యర్థులు ఉంటారు. అయితే, పిఠాపురం నియోజకవర్గంపై ఇప్పుడందరి దృష్టి పడిందన్నది వాస్తవమే. పిఠాపురం హాట్ సీట్ అని అందరూ అంటున్నారు.... కానీ ఇది కచ్చితంగా విన్నింగ్ సీట్ కాబోతోంది. శక్తిమాత ఆశీస్సులతో, సీఎం జగన్ మద్దతుతో, ప్రజలు అందించబోయే దీవెనలతో వైసీపీ అభ్యర్థిగా నేను పిఠాపురంలో విజయం సాధిస్తాను... పిఠాపురంలో జరగబోయేది ఇదే. ఈ నియోజకవర్గంతో ఎన్నో సంవత్సరాలుగా నాకు పూర్తి అనుబంధం ఉంది. ఈ నియోజకవర్గం ప్రజలతో, ఓటర్లతో, కుటుంబాలతో నాకు అనుబంధం ఉంది.

# వైసీపీ తుది జాబితా విడుదల

● ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ ● ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు
● సిద్ధం అంటూ సమరశంఖం పూరించిన సీఎం జగన్ ● ఓట్ ఫర్ ఫ్యాన్ అంటూ హ్యాష్ ట్యాగ్



విజయవాడ : ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. ఈ క్రమంలో వైసీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైసీపీ తుది జాబితాను ప్రకటించారు. ఉదయం తాడేపల్లి నుంచి ఇడుపులపాయకు చేరుకున్న ఆయన.. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం 175 శాసనసభకు ధర్మాన ప్రసాదరావు, 25 లోక్ సభ స్థానాలకు ఎంపీ నందిగనం సురేష్ అభ్యర్థులను ప్రకటించారు. మొత్తం 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో 100 సీట్లను ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీలకే ఇస్తున్నట్లు ధర్మాన ప్రసాదరావు తెలిపారు.

ఈసారి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం సీట్లు కేటాయించినట్లు మంత్రి ధర్మాన వివరించారు. 200 సీట్లకు గానూ 100 స్థానాల్లో అభ్యర్థులను ఆ వర్గాల నుంచే ఎంపిక చేసినట్లు చెప్పారు. 25 స్థానాల్లో ఎంపీ స్థానాల్లో ఎస్సీలు – 4, ఎస్టీలు – 1, బీసీలు – 11, ఓసీలకు – 9 స్థానాలు కేటాయించారు. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలైన మొత్తం 200 స్థానాల్లో ఎస్సీలకు – 33, ఎస్టీలు – 8, బీసీలు – 59, ఓసీలకు – 100 సీట్లు ఇచ్చారు. గతంలో కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఈసారి అదనంగా 11 సీట్లు కేటాయించారు. 2019లో బీసీలకు 41 స్థానాలు కేటాయిస్తే.. ఈసారి 48 సీట్లు ఇచ్చారు. అప్పట్లో మహిళలకు 15 ఎమ్మెల్యే స్థానాలు ఇస్తే.. ఇప్పుడు 19 స్థానాలు కేటాయించారు. గతంలో 2 మహిళా ఎంపీ స్థానాలు కేటాయించగా.. ఈసారి 3 సీట్లకు పెంచారు. 2019లో మైనార్టీలకు 5 ఎమ్మెల్యే స్థానాలు ఇస్తే.. ఇప్పుడు 7 స్థానాలు కేటాయించారు. 2019లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 89 స్థానాలు ఇస్తే ఈసారి ఆయా సామాజిక వర్గాలకు 100 సీట్లు కేటాయించారు.. ఇప్పటి వరకూ వచ్చిన లిస్టులో 32 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, 14 మంది సిట్టింగ్ ఎంపీలను పక్కన పెట్టిన అధిష్టానం.. 68 అసెంబ్లీ స్థానాల్లో మార్పులు చేసింది. వైసీపీ విడుదల చేసిన 25 మంది ఎంపీ అభ్యర్థుల్లో 88 శాతం మంది ఉన్నత విద్యావంతులే ఉన్నారు. 22 మంది డిగ్రీ ఆపై చదువుకున్నవారు కాగా.. ఐదుగుర డాక్టర్లు, నలుగురు లాయర్లు ఉన్నారు. ఓ చార్టర్డ్ అకౌంటెంట్, ఓ మెడికల్ ప్రాక్టీషినర్ ఉన్నారు. ఇక ఎమ్మెల్యే అభ్యర్థుల విషయానికొస్తే.. 175 మంది అభ్యర్థుల్లో 131 మంది విద్యావంతులు ఉన్నారు. 77 శాతం మంది ఉన్నత విద్యావంతులకే సీట్లు కేటాయించారు. మొత్తంగా 2024 ఎన్నికల బరిలో వైసీపీ తరఫున.. 18 మంది డాక్టర్లు, 15 మంది లాయర్లు, 34 మంది ఇంజినీర్లు, ఐదుగురు టీచర్లు, ఇద్దరు సివిల్ సర్వెంట్లు, రక్షణ శాఖ మాజీ ఉద్యోగి ఒకరు, ఓ జర్నలిస్టు ఉన్నారు. విద్యావంతులకు, అన్ని సామాజిక వర్గాలకు వైసీపీ అధినేత సీఎం జగన్ పెద్దపీట వేశారని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

**వైసీపీ పార్లమెంట్ అభ్యర్థుల లిస్ట్**

1 శ్రీకాకుళం పేరాడ తిలక్
2 విజయనగరం బెల్లాన చంద్రశేఖర్
3 విశాఖ బొత్స ఝాన్సీ
4 అరకు తనూజ రాణి
5 కాకినాడ చలమలశెట్టి సునీల్
6 అమలాపురం రాపాక వరప్రసాద్
7 రాజమండ్ర డా.గూడూరి శ్రీనివాసులు
8 నర్సాపురం గూడూరి ఉమాబాల
9 ఏలూరు కారుమూరి సునీల్ కుమార్
10 మచిలీపట్నం డా. సింహాద్రి చంద్రశేఖర్ రావు
11 విజయవాడ కేశినేని శ్రీనివాస్
12 గుంటూరు కిలారి వెంకట రోశయ్య
13 నర్సరావుపేట పి. అనిల్ కుమార్ యాదవ్
14 బాపట్ల నందిగాం సురేష్
15 ఒంగోలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
16 నెల్లూరు వేణుంబాక విజయసాయిరెడ్డి
17 తిరుపతి మద్దిల గురుమూర్తి
18 చిత్తూరు ఎన్ రెడ్డప్ప
19 రాజంపేట పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి
20 కడప వైఎస్ అవినాష్ రెడ్డి
21 కర్నూల్ బీవై రామయ్య
22 నంద్యాల పోచ బ్రహ్మానందరెడ్డి
23 హిందూపూర్ జోలదరాశి శాంత
24 అనంతపురం మాలగుండ్ల శంకర నారాయణ

**వైసీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు**

**శ్రీకాకుళం జిల్లా**

1 ఇచ్ఛాపురం పిరియ విజయ
2 పలాస అప్పలరాజు
3 టెక్కలి దువ్వాడ శ్రీనివాస్
4 పాతపట్నం రెడ్డి శాంతి
5 శ్రీకాకుళం ధర్మాన ప్రసాదరావు
6 ఆముదాలవలస తమ్మినేని సీతారాం
7 ఎచ్చెర్ల గొర్లె కిరణ్ కుమార్
8 నరసన్నపేట ధర్మాన కృష్ణదాస్

**విజయనగరం జిల్లా**

1 రాజాం తలే రాజేష్
2 బొబ్బిలి వెంకట చిన అప్పలనాయుడు
3 చీపురుపల్లి బొత్స సత్యనారాయణ
4 గజపతినగరం బొత్స అప్పల నరసయ్య
5 నెల్లిమర్ల బి. అప్పలనాయుడు
6 విజయనగరం వీరభద్రస్వామి
7 శృంగవరపుకోట కాడుబండి శ్రీనివాస్‌రావు

విశాఖ పట్నం జిల్లా

1 భీమిలి అవంతి శ్రీనివాస్
2 విశాఖపట్నం తూర్పు ఎంవీవీ సత్యనారాయణ
3 విశాఖపట్నం సౌత్ వాసుపల్లి గణేష్
4 విశాఖపట్నం నార్త్ కన్నపురాజు
5 విశాఖపట్నం వెస్ట్ ఆడారి ఆనంద్
6 గాజువాక అమర్‌నాథ్

**అల్లూరి సీతారామరాజు జిల్లా**

1 అరుకులోయ రేగం మత్స్య లింగం
2 పాడేరు ఎం విశ్వేశ్వరరాజు
3 రంపచోడవరం నాగులపల్లి ధనలక్ష్మి

**అనకాపల్లి జిల్లా**

1 చోడవరం కరణం ధర్మశ్రీ
2 మాడుగుల బూడి ముత్యాల నాయుడు
3 అనకాపల్లి మలసాల భరత్
4 పెందుర్తి అన్నెంరెడ్డి అదీప్ రాజు
5 ఎలమంచిలి రమణమూర్తి రాజు
6 పాయకరావుపేట కంబాల జోగులు
7 నర్సీపట్నం పి. ఉమాశంకర్ గణేష్

**కాకినాడ జిల్లా**

1 తుని దాడిశెట్టి రాజా
2 ప్రత్తిపాడు పరువుల సుబ్బారావు
3 పిఠాపురం వంగా గీతా
4 కాకినాడ రూరల్ కురసాల కన్నబాబు
5 పెద్దాపురం దావులూరి దొరబాబు
6 కాకినాడ సిటీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి
7 జగ్గంపేట తోట నర్సింహం

**కోనసీమ జిల్లా**

1 రామచంద్రపురం పిల్లి సూర్యప్రకాష్
2 ముమ్మిడివరం పొన్నాడ వెంకట సతీష్ కుమార్
3 అమలాపురం పినిపె విశ్వరూప్
4 రాజోలు గొల్లపల్లి సూర్యారావు
5 పి.గన్నవరం విప్పరి వేణుగోపాల్
6 కొత్తపేట చిర్ల జగ్గిరెడ్డి
7 మండపేట తోట త్రిమూర్తులు

**తూర్పుగోదావరి జిల్లా**

1 అనపర్తి సత్తి సూర్యనారాయణ రెడ్డి
2 రాజానగరం జక్కంపూడి రాజా
3 రాజమండ్ర సిటీ మార్గాని భరత్ రామ్
4 రాజమండ్ర రూరల్ చెల్లబోయిన వేణుగోపాల కృష్ణ
5 కొవ్వూరు తలారి వెంకట్రావు
6 నిడదవోలు జి. శ్రీనివాస నాయుడు
7 గోపాలపురం తానేటి వనిత

**పశ్చిమగోదావరిజిల్లా**

1 ఆచంట సీహెచ్ రంగనాథ్ రాజు
2 పాలకొల్లు గుడాల శ్రీహరి గోపాలరావు
3 నర్సాపురం ముదునూరి ప్రసాదరాజు
4 భీమవరం గ్రంధి శ్రీనివాస్
5 ఉండి పీవీఎల్ నర్సింహరాజు
6 తణుకు కారుమూరి నాగేశ్వరరావు
7 తాడేపల్లిగూడెం కొట్టు సత్యనారాయణ

**బాపట్ల జిల్లా**

1 వేమూరు వరికూటి అశోక్ కుమార్
2 రేపల్లె ఈవూర్ గణేష్
3 బాపట్ల కోన రఘుపతి
4 పర్చూరు ఎడం బాలాజీ
5 అద్దంకి పాణెం చిన హనిమిరెడ్డి
6 చీరాల కరణం వెంకటేష్

**ఏలూరు జిల్లా**

1 ఉంగుటూరు వుప్పాల వాసుబాబు
2 దెందులూరు అబ్బయ్య చౌదరి
3 ఏలూరు ఆళ్ల నాని
4 పోలవరం తెల్లం రాజ్యలక్ష్మి
5 చింతలపూడి కంభం విజయరాజు
6 నూజివీడు దూలం నాగేశ్వరరావు
7 కైకలూరు మేకా వెంకట ప్రతాప అప్పారావు

కృష్ణా జిల్లా

1 గన్నవరం వల్లభనేని వంశీ మోహన్
2 గుడివాడ కొడాలి నాని
3 పెడన ఉప్పల రాము
4 మచిలీపట్నం పేర్ని కృష్ణమూర్తి
5 అవనిగడ్డ సింహాద్రి రమేష్ బాబు
6 పామర్రు కైలే అనిల్ కుమార్
7 పెనమలూరు జోగి రమేష్

**ఎన్టీఆర్‌జిల్లా**

1 తిరువూరు నల్లగట్ల స్వామిదాస్
2 విజయవాడ వెస్ట్ షేక్ ఆసిఫ్
3 విజయవాడ సెంట్రల్ వెల్లంపల్లి శ్రీనివాస్ రావు
4 విజయవాడ ఈస్ట్ దేవినేని అవినాష్
5 మైలవరం సర్నాల తిరుపతి రావు
6 నందిగామ మొండితోక జగన్ మోహన్ రావు
7 జగ్గయపేట సామినేని ఉదయ భాను

**గుంటూరు జిల్లా**

1 తాడికొండ మేకపాటి సచరిత
2 మంగళగిరి మురుగుడు లావణ్య
3 పొన్నూరు అంబటి మురళి
4 తెనాలి అన్నాబత్తుని శివకుమార్
5 ప్రత్తిపాడు బాలసాని కిరణ్ కుమార్
6 గుంటూరు వెస్ట్ విడదల రజిని
7 గుంటూరు ఈస్ట్ షేక్ నూరీ ఫాతిమా

**పల్నాడు జిల్లా**

1 పెదకూరపాడు నంబూరి శంకర్‌రావు
2 చిలకలూరిపేట కావటి మనోహర్ నాయుడు
3 నరసరావుపేట గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
4 సత్తెనపల్లి అంబటి రాంబాబు
5 వినుకొండ బొల్లా బ్రహ్మనాయుడు
6 గురజాల కాసు మహేష్‌రెడ్డి
7 మాచెర్ల పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**ప్రకాశం జిల్లా**

1 ఎర్రగొండపాలెం తాటిపర్తి చంద్రశేఖర్
2 దర్శి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
3 సంతనూతలపాడు మేరుగ నాగార్జున
4 ఒంగోలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి
5 కొండపి ఆదిమూలపు సురేష్
6 మార్కాపురం అన్నా రాంబాబు
7 గిద్దలూరు కె. నాగార్జున రెడ్డి
8 కనిగిరి దద్దాల నారాయణ యాదవ్

**నెల్లూరు జిల్లా**

1 కందుకూరు బుర్రా మధుసూదన్ యాదవ్
2 కావలి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి
3 ఆత్మకూరు మేకపాటి విక్రమ్ రెడ్డి
4 కోవూరు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి
5 నెల్లూరు సిటీ ఎం.డీ ఖలీల్ అహ్మద్
6 నెల్లూరు రూరల్ ఆదాల ప్రభాకర్ రెడ్డి
7 సర్వేపల్లి కాకాణి గోవర్ధన్ రెడ్డి
8 ఉదయగిరి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**కర్నూలు జిల్లా**

1 కర్నూలు ఎం.డీ ఇంతియాజ్
2 పత్తికొండ కంగాటి శ్రీదేవి
3 కోడుమూరు ఆదిమూలపు సతీష్
4 ఎమ్మిగనూరు బుట్టా రేణుక
5 మంత్రాలయం వై బాలనాగిరెడ్డి
6 ఆదోని వై సాయిప్రసాద్ రెడ్డి
7 ఆలూరు విరూపాక్షి

**అనంతపురం జిల్లా**

1 రాయదుర్గం మెట్టు గోవింద రెడ్డి
2 ఉరవకొండ విశ్వేశ్వరరెడ్డి
3 గుంతకల్ వెంకటర్‌రామిరెడ్డి
4 తాడిపత్రి కేతిరెడ్డి పెద్దిరెడ్డి
5 శింగనమల మన్నెపాకుల వీరాంజనేయులు
6 అనంతవురం అర్బన్ అనంత వెంకట్‌రామిరెడ్డి
7 కళ్యాణదుర్గం తలారి రంగయ్య
8 రాప్తాడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**నంద్యాల జిల్లా**

1 ఆళ్ళగడ్డ గంగుల బ్రిజేంద్రరెడ్డి
2 శ్రీశైలం శిల్పా చక్రపాణిరెడ్డి
3 నందికొట్కూరు దారా సుధీర్
4 పాణ్యం కాటసాని రామ్‌భూపాల్ రెడ్డి
5 నంద్యాల శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి
6 బనగానపల్లె కాటసాని రామిరెడ్డి
7 డోన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**శ్రీ సత్యసాయి జిల్లా**

1 మడకశిర ఈర లక్కప్ప
2 హిందూపురం టీఎన్ దీపిక
3 పెనుకొండ కేవీ ఉష్రశీ చరణ్
4 వుట్టపర్తి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి
5 ధర్మవరం కేతిరెడ్డి వెంకట్‌రామిరెడ్డి
6 కదిరి మక్బూల్ అహ్మద్

**అన్నమయ్య జిల్లా**

1 రాజంపేట ఆకిపేట అమర్‌నాథ్‌రెడ్డి
2 కోడూరు కే. శ్రీనివాసులు
3 రాయచోటి గడికోట శ్రీకాంత్‌రెడ్డి
4 తంబళ్ళపల్లె పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
5 పీలేరు చింతల రామచంద్రరెడ్డి
6 మదనపల్లె నిస్సార్ అహ్మద్

**చిత్తూరు జిల్లా**

1 వుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి
2 నగరి ఆర్కే రోజా
3 గంగాధర నెల్లూరు కృపా లక్ష్మి
4 చిత్తూరు ఎం విజయానందరెడ్డి
5 పూతలపట్టు సునీల్ కుమార్
6 పలమనేరు వెంకటేష్ గౌడ
7 కుప్పం కేజే భరత్

# బీజేపీ అంటే బాబు, జగన్, పవన్

● విశాఖ సభలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ● రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగువారిగా కలిసి ఉందామన్న తెలంగాణ సీఎం ● చంద్రబాబు, జగన్ ఎవరు గెలిచినా మోడీ వైపే ఉంటారని విమర్శ ● చంద్రబాబు, జగన్ చెరో అయిదేళ్ళు ఉన్నా పోలవరం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్న



విశాఖ : విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానం వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లపై విరుచుకుపడ్డారు. శనివారం సాయంత్రం విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానంలో జరిగిన 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏపీలో జగన్, చంద్రబాబు ఎవరు గెలిచినా మోదీ వైపే ఉంటారని విమర్శించారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ కల్యాణ్ అని కొత్త అర్థం చెప్పారు. ఇప్పుడు ఏపీకి కావాల్సింది పాలకులు కాదని... ఢిల్లీలో ప్రశ్నించే గొంతు అన్నారు. మనం తెలుగువాళ్లం.. మనమంతా అన్నదమ్ములం... రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగువారిగా కలిసి ఉందామన్నారు.

ఏపీలో పదేళ్ళుగా ప్రశ్నించే గొంతుకలు లేవన్నారు. ఢిల్లీలో ఉన్న మోదీ ఇక్కడి వారి ద్వారా ఏపీని శాసించాలని అనుకుంటున్నారని ఆరోపించారు. జగన్, చంద్రబాబు ఏపీ ప్రయోజనాల కోసం ఈ పదేళ్లలో ఎప్పుడూ కొట్లాడలేదని విమర్శించారు. ఢిల్లీని అడిగి.. ప్రశ్నించి ఏపీకి లాభం చేసే నాయకులు లేకుండా పోయారన్నారు. ఏపీలో మళ్లీ వారిద్దరిలో ఎవరు గెలిచినా మోదీ దగ్గరకే వెళతారని గుర్తించాలన్నారు. జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు మోదీని ఎదిరించి నిలిచే శక్తి ఉందా? అని ప్రశ్నించారు.

కానీ షర్మిల మీకు అండగా నిలబడుతుందని... మీ కష్టాలలో తోడుగా ఉండాలని ఇక్కడకు వచ్చిందని చెప్పారు. అందుకే ఆమెను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు, జగన్ ఢిల్లీలో మోదీని ప్రశ్నిస్తారా? అని నిలదీశారు. అసలు ఏపీకి ఏమైనా తీసుకు వస్తారా? అన్నారు. అదే జరిగితే చంద్రబాబు అయిదేళ్లు, జగన్ మరో అయిదేళ్లు ఉంటే కనీసం పోలవరం ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాలేదు? అని ప్రశ్నించారు.

## మునిగే పడవలోకి ఎక్కే ప్యాసింజర్ల లిస్ట్ విడుదల చేశారు : జాబితాపై లోకేశ్ సెటైర్లు



● ఈరోజు ఎంపీ, ఎమ్మెల్యేల జాబితాను విడుదల చేసిన వైసీపీ ● ఇడుపులపాయలో జరిగిన కార్యక్రమంలో జాబితా విడుదల ● జాబితాపై లోకేశ్ సెటైర్లు

విజయవాడ : రానున్న ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితాను వైసీపీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇడుపుల పాయలో తన తండ్రి సమాధి వద్ద నివాళి అర్పించిన అనంతరం... అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. జాబితాలో పలువురు అభ్యర్థులకు స్థాన చలనం కలిగింది. మరోవైపు వైసీపీ ఎన్నికల జాబితాపై టీడీపీ యువనేత నారా లోకేశ్ సెటైర్లు వేశారు. మునిగిపోతున్న పడవలోకి ఎక్కుతున్న ప్యాసింజర్ల జాబితాను జగన్ విడుదల చేశారని ఎద్దేవా చేశారు.

## ఎన్నికల షెడ్యూల్ విడుదల



న్యూఢిల్లీ: 17వ లోక్‌సభ కాలపరిమితి ఈ జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. సీఈసీ రాజీవ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల తేదీలను ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ప్రకటించారు. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు.

ఏపీ ఎన్నికల నోటిఫికేషన్ – ఏప్రిల్ 18
నామినేషన్ల ప్రారంభం – ఏప్రిల్ 18
నామినేషన్ల తుది గడువు – ఏప్రిల్ 25
నామినేషన్ల పరిశీలన – ఏప్రిల్ 26
నామినేషన్ల ఉపసంహరణ – ఏప్రిల్ 29
ఏపీలో ఎన్నికలు – మే 13
ఓట్ల లెక్కింపు – జూన్ 4

**4వ ఫేజ్‌లో ఏపీలో ఒకేసారి ఎన్నికలు**

దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## గత ఐదేళ్లుగా ఎదురు చూసా



విజయవాడ : కేంద్ర ఎన్నికల సంఘం నేడు ఏపీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఐదేళ్లుగా ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఎదురు చూసింది ఈ రోజు కోసమేనని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చింది... జగన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది... ఇక పోలింగే మిగిలింది అని ట్వీట్ చేశారు. ఒక్క చాన్స్ ప్రభుత్వానికి ఒక నో చాన్స్ అని ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజాగళం వినిపించే రోజు వచ్చింది అని చంద్రబాబు వివరించారు. నవశకం వైపు ప్రయాణంలో తొలి అడుగుకు స్వాగతం పలుకుదాం అని పిలువునిచ్చారు. ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులేనని తెలిపారు. ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తుండగా, జూన్ 4న కౌంటింగ్ జరగనుంది.

## పవన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



విజయవాడ : పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ అసెంబ్లీకి పోటీ చేస్తుండగా, టికెట్ పై ఆశలు పెట్టుకున్న టీడీపీ ఇంఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో, వర్మను చంద్రబాబు నేడు ఉండవల్లి పిలిపించారు. పరిస్థితులను వివరించి ఆయనకు నచ్చజెప్పారు. ఎమ్మెల్సీ ఇస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవర్గ స్థానం జనసేనకు వెళ్లింది. పిఠాపురంను గతంలో వర్మ బాగా అభివృద్ధి చేశారు. కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా వెనుతిరగలేదు. పవన్ కల్యాణ్ పిఠాపురం నుండి పోటీ చేస్తుండడంతో ఈసారి సీటును త్యాగం చేయాలని వర్మను కోరా. అందుకు వర్మ అంగీకరించారు. 2014లోనూ పవన్ కల్యాణ్ రాష్ట్రం బాగుండాలని పోటీ చేయకుండా సహకరించారు. ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది... వ్యతిరేక ఓటు చీలకూడదనే కలిసి పోటీకి వచ్చారు. త్వరలో ప్రకటించే ఎమ్మెల్సీలలో వర్మ మొదటి వ్యక్తిగా ఉంటారు. వర్మను అభిమానించే ప్రతి ఒక్కరూ పవన్ కల్యాణ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి. పవన్ కల్యాణ్ పిఠాపురంలో పోటీ చేస్తుంటే వైసీపీ నేతలు ఈర్ష్యతో ప్రవర్తిస్తున్నారు. పిఠాపురంలో వర్మే అభ్యర్థి అనుకుని కార్యకర్తలు పని చేసి పవన్ ను మంచి మెజారిటీతో గెలిపించాలి అని చంద్రబాబు పిలువునిచ్చారు.

## సినిమాల్లో హీరో అయితే ఎవరికి గొప్ప నేను రాజకీయాల్లో హీరోని



విజయవాడ : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే, సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శల పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. తనను ఉద్దేశించి రకరకాల పోస్టులు పెడుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కాపులు కారణం కాదని అన్నారు. రాజకీయాల్లోకి రావడానికి తాను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదని ముద్రగడ స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడం నా ఇష్టం అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. మొలతాడు లేనోడు, లాగు లేనోడు నాకు రాజకీయ పాఠాలు చెబుతున్నారు. అది చాలా తప్పు. నేను మా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల భిక్షతో రాజకీయాల్లోకి వచ్చాను. వారి భిక్షతోనే ఎదిగాను. ఎన్నో ఉద్యమాలు చేశానంటే అది వారి భిక్ష వల్లే. కాపుల కోసం ఉద్యమాలు చేశాను, దళితుల కోసం ఉద్యమాలు చేశాను. నా వర్గాన్ని, నా మనుషులను కాపాడుకోవడం కోసం ఏదైనా చేస్తాను. అక్కడ కులం కాదు, నా వర్గం ముఖ్యం. నాపై రకరకాల పోస్టులు తెలిసీ తెలియక పెడుతున్నారు. వారు సినిమాల్లో హీరో అవ్వొచ్చు... కానీ నేను రాజకీయాల్లో హీరోని. అంత పెద్ద హీరో కాకపోయినా చిన్న హీరోని. ముద్రగడ ముఖ్యమంత్రి వద్దకు ఎందుకు వెళ్లాడు... మా నాయకుడి వద్దకు ఎందుకు రాలేదు? అని కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యమంత్రి గారి కుటుంబానికి ఓ చరిత్ర ఉంది. వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు... ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ గారు ఎమ్మెల్యేగా, ఎంపీగా చేశారు... ఇప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 17 మార్చి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 142
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ అష్టమి రా.2.17, మృగశిర రా.9.11 వర్జ్యం తె.5.48
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం సా.4.31 నుంచి 5.19 వరకు

ఎన్నికల నోటిఫికేషన్ - ఏప్రిల్ 18
నామినేషన్లు ప్రారంభం - ఏప్రిల్ 18
నామినేషన్లు తుది గడువు - ఏప్రిల్ 25
నామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26
నామినేషన్ల ఉపసంహరణ - ఏప్రిల్ 29
ఎన్నికలు - మే 13
ఓట్ల లెక్కింపు - జూన్ 4

# నగారా 'మోగింది'

- ప్రజాస్వామ్య పండుగకు • మే 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికలు • నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటన • 7 దశలలో లోక్‌సభకు పోలింగ్ • ఏప్రిల్ 19 నుంచి లోక్‌సభ పోలింగ్ • ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

నిష్పక్షపాతంగా, సవ్యంగా ఎన్నికలను నిర్వహించాలంటే ఎన్నికల కోడ్‌ను పాటించాల్సి ఉంటుంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అతిక్రమించే అభ్యర్థులు, పార్టీలపై చర్యలు తీసుకునే హక్కు ఎన్నికల సంఘానికి ఉంటుంది. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలుండదు. ప్రభుత్వాలు ప్రజాకర్షక పథకాలను ప్రకటించే అవకాశం ఉండదు.





వివరాలు లోపలి పేజీల్లో




మీడియాలో రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అనుకూలంగా, పక్షపాతంగా ప్రచార కథనాలపై నిషేధం ఉంటుంది. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించకూడదు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు కుల, మతపరమైన వ్యాఖ్యలు చేయకూడదు. పుకార్లు వ్యాప్తి చేయడం నిషేధం. ఓటర్లకు డబ్బులు పంచడం, భయపెట్టడానికి వీల్లేదు.

సార్వత్రిక ఎన్నికల కు నగారా మోగింది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం వెల్లడించింది. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌కు మే 13వ తేదీన ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు.

### ఏపీ, తెలంగాణలో ఒకే రోజున లోక్‌సభ పోలింగ్

తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నారు. నాలుగో విడతలో భాగంగా మే 13వ తేదీన ఏపీలోని 25, తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదే రోజున ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నడుమ
# నలిగింది తెలంగాణ

- కేంద్రంలో బీజేపీ మూడోసారి గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారు • నాగర్ కర్నూలు సభలో ప్రధాని మోడీ



7 లో

కేంద్రంలో వరుసగా మూడోసారి భాజపా గెల వాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయి. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది.

## కవితకు బిగ్ షాక్



- 7రోజుల కస్టడీకి ఈడీ గ్రీన్ సిగ్నల్ • ఈడీ తరపున వాదనలు వినిపించిన ఎన్. కె మట్టా, జోసెబ్ హుస్సేన్ • కవిత తరపున విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు

వివరాలు-7లో

## వంద రోజుల పాలనకు
# రెఫరెండం

- పార్లమెంట్ ఎన్నికలను ప్రజా తీర్పుగా భావిస్తాం • హామీలను అన్ని నెరవేరుస్తాం • రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు • నిత్యం జనంతోనే మమేకం • పదేళ్లు అధికారంలో ఉంటా • కేంద్రంతో మంచి సంబంధాలు • కవిత అరెస్ట్ ఒక డ్రామా సీఎం : రేవంత్



7 లో

100 రోజుల పరిపాలన నాకు పూర్తి సంతృప్తినిచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.వందరోజుల్లో ప్రతి నిమిషం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేసాం అన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు.గత పాలనలో చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతూ ముందుకు వెళుతున్నామన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## అంతా ఇంతే!



కాంగ్రెస్ వంద రోజులకా, బీఆర్ఎస్ పదేళ్ల పాలనకా సార్?

# బీజేపీ అంటే బాబు,జగన్,పవన్

- విశాఖ సభలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి • రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగువారిగా కలిసి ఉందామన్న తెలంగాణ సీఎం • చంద్రబాబు, జగన్ ఎవరు గెలిచినా మోడీ వైపే ఉంటారని విమర్శ • చంద్రబాబు, జగన్ చెరో అయిదేళ్ళు ఉన్నా పోలవరం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్న

విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానం వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లపై విరుచుకుపడ్డారు. శనివారం సాయంత్రం విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానంలో జరిగిన 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏపీలో జగన్, చంద్రబాబు ఎవరు గెలిచినా మోదీ వైపే ఉంటారని విమర్శించారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ కల్యాణ్ అని కొత్త అర్థం చెప్పారు. ఇప్పుడు ఏపీకి కావాల్సింది పాలకులు కాదని... ఢిల్లీలో ప్రశ్నించే గొంతు అన్నారు. మనం తెలుగువాళ్లం.



2 లో


## వైసీపీ తుది జాబితా
# విడుదల



2 లో


- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ • ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు • సిద్ధం అంటూ సమరశంఖం పూరించిన సీఎం జగన్ • ఓట్ ఫర్ ఫ్యాన్ అంటూ హ్యాష్ ట్యాగ్

## గత ఐదేళ్లుగా
# ఎదురు చూసా



2 లో

- ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిన ఈసీ • ఏపీలో మే 13న పోలింగ్... జూన్ 4న కౌంటింగ్ • జగన్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్న చంద్రబాబు • ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులేనని వెల్లడి



## జట్టులో సీనియర్.. జూనియర్ ఎవడూ లేడు! నాకు అందరూ సమానమే!

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు తమ జట్టు ఆటగాళ్లను ఉద్దేశించి కోల్కతా నైట్రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ పవర్ఫుల్ స్పీచ్ ఇచ్చాడు. జట్టులో ఎవరూ సీనియర్, జూనియర్ కాదని, డొమెస్టిక్, ఇంటర్నేషనల్ ప్లేయర్ అనే తేడా కూడా లేదని, టీమ్లోని ప్రతీ ఒక్కరు సమానమేనని స్పష్టం చేశాడు.గత రెండు సీజన్లలో కేకేఆర్ దారుణంగా విఫలమవడంతో తమ విన్నింగ్ కెప్టెన్ అయిన గౌతమ్ గంభీర్ను ఆ జట్టు మెంటార్గా నియమించుకుంది. ఇప్పటికే తన బాధ్యతలను చేపట్టిన గంభీర్.. హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్లతో కలిసి టైటిగ్ గెలిచేందుకు కావాల్సిన ప్రణాళికలను రచిస్తున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్కు పూర్తి సమయాన్ని కేటాయించేందుకు రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నాడు. ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పాడు.తాజాగా కేకేఆర్ టీమ్ మీటింగ్లో ఆటగాళ్లను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ వీడియోను కేకేఆర్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. సాయశక్తులా పోరాడండి..'ఈ సీజన్ను మనం ఈ రోజే మొదలుపెడుతున్నాం. జట్టు కోసం భౌతికంగా, మానసికంగా.., నైపుణ్యం వారీగా.. సాధ్యమైనదంతా ఇవ్వండి. ఇది చాలా గర్వించదగిన ఫ్రాంచైజీ. సక్సెస్ఫుల్ టీమ్. మీరంతా విజయవంతమైన ఫ్రాంచైజీకి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కాబట్టి ఆ విధంగా ట్రైనింగ్ అవ్వాలని భావించండి. అదే స్థాయిలో ఆడే ప్రయత్నం చేయండి. ఇది అందరికీ చాలా ముఖ్యం.మన ఏకైక లక్ష్యం అదే..ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛనివ్వడం నేను బాగా నమ్మే విషయం. జట్టు విజయాలు సాధించాలంటే ఆటగాళ్లు తమ సహజశైలిలో ఆడే స్వేచ్ఛనివ్వడం చాలా ముఖ్యం. జట్టులో ఆటగాళ్లందరికి నా గురించి చెప్పేది ఒక్కటే.. నేను అందరిని సమంగా చూస్తాను. జట్టులో సీనియర్-జూనియర్, దేశవాళీ, అంతర్జాతీయ ఆటగాళ్లనే తేడా లేదు. మనందరి లక్ష్యం ఒక్కటే ఐపీఎల్ టైటిల్ గెలవడం. అందరూ ఈ లక్ష్యంతోనే ముందుకు సాగాలి.ఏ రాత్రి అయినా రావచ్చు..మే 26న జరిగే ఫైనల్లో మనం ఆడాలి.

## ఐపీఎల్ 2024 రెండవ దశ

# యూఏఈకి తరలింపు!

● లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో యోచిస్తున్న ఐపీఎల్ పాలక మండలి ● సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఇప్పటికే పలువురు అధికారులు దుబాయ్ వెళ్లినట్టుగా వెలువడుతున్న కథనాలు ● మార్చి 22 నుంచి మొదటి దశ ఐపీఎల్ మ్యాచ్‌లు




ఐపీఎల్ 2024 రెండవ దశను విదేశాల్లో నిర్వహించడంపై లీగ్ పాలక మండలి యోచిస్తోందని, యూఏఈకి తరలించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దేశీయంగా లోక్సభ ఎన్నికల హడావుడి ఉంటుంది కాబట్టి విదేశాల్లో నిర్వహించడం ఉత్తమమని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు పలువురు బీసీసీఐ అధికారులు ఇప్పటికే యూఈఏ వెళ్లారని వార్తలు వస్తున్నాయి. అయితే ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.కొన్ని ఫ్రాంచైజీలు ముందు జాగ్రత్తగా ఆటగాళ్ల పాస్పోర్టులను సేకరించాయని సమాచారం. అయితే లీగ్ భారత్లోనే జరుగుతుందని బీసీసీఐ ఉన్నతస్థాయి వర్గాలు చెబుతున్నట్టుగా తెలుస్తోంది. చివరి నిమిషంలో అనివార్యంగా ఏమైనా జరిగితే తప్ప విదేశాలకు తరలివెళ్లే అవకాశం లేదని, ముందు జాగ్రత్త చర్యగా మాత్రమే పాస్పోర్టులను సేకరిస్తున్నట్టుగా ఆయా వర్గాలు చెబుతున్నట్టుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి.కాగా చెన్నై వేదికగా మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ బెంగళూరు ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్తో ఐపీఎల్ 2024 ఎడిషన్ షురూ కానుంది. అయితే ప్రస్తుతానికి మొదటి విడత షెడ్యూల్ను మాత్రమే ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ను బట్టి రెండవ దశ షెడ్యూల్ను రూపొందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. కాగా మొదటిసారి 2014లో దుబాయ్ వేదికగా ఐపీఎల్ టోర్నీ జరిగింది. దేశంలో లోక్సభ ఎన్నికల కారణంగా అక్కడ నిర్వహించారు. ఇక కొవిడ్ కారణంగా 2020, 2021లో కూడా అక్కడే లీగ్ను నిర్వహించారు.

## ఈసారి భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవాలంటే..

# జట్టులో కచ్చితంగా కోహ్లీ ఉండాలి

● టీ20 వరల్డ్ కప్ 2024లో కోహ్లీపై వేటు వేసే యోచనలో బీసీసీఐ ఉందంటూ వదంతులు
● ఈ పుకార్లపై ఘాటుగా స్పందించిన కృష్ణమాచారి శ్రీకాంత్
● కోహ్లీ లేకుండా టీ20 వరల్డ్ కప్ టీమా? ఛాన్సే లేదన్న శ్రీకాంత్



రన్ మెషిన్ విరాట్ కోహ్లీని ఈ ఏడాది జూన్లో జరిగే టీ20 వరల్డ్ కప్లో బీసీసీఐ పక్కన పెట్టే యోచనలో ఉన్నట్లు వస్తున్న వదంతులపై భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఘాటుగా స్పందించాడు. ఈ పుకార్లపై ఆయన మండిపడ్డాడు. ఈసారి టీ20 ప్రపంచకప్ టీమిండియా స్క్వాడ్లో తప్పకుండా విరాట్ కోహ్లీ ఉండాలని అన్నాడు. అసలు కోహ్లీ లేని వరల్డ్ కప్ జట్టును ఊహించడం కష్టమని చెప్పుకొచ్చాడు. ఇదిలాఉంటే.. 2024 టీ20 ప్రపంచకప్లో విరాట్ కోహ్లీని తప్పించి, అతడి స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. విండీస్లోని స్లో పిచ్లకు విరాట్ బ్యాటింగ్ స్టైల్ సరిపోదని, టీ20లలో కోహ్లీ ఇంతకుముందు మాదిరి ఇప్పుడు దూకుడుగా ఆడలేదని.. అందుకే అతడిని తప్పించాలని బోర్డు వర్గాల ఆలోచన అనేది ఆ వార్తల సారాంశం.
ఈ వదంతులపై శ్రీకాంత్ మాట్లాడుతూ.. కోహ్లీ లేకుండా టీ20 వరల్డ్ కప్ టీమా? ఛాన్సే లేదు. 2022లో జట్టును ఒంటి చేతితో సెమీ ఫైనల్కు చేర్చాడు. ఆ ఎడిషన్లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ కూడా అతడే. అలాంటి వ్యక్తికి జట్టులో చోటు ఉండదా? అసలు ఈ రూమర్లు పుట్టిస్తున్నది ఎవరు? వాళ్లకు పనులేమీ లేవా? నిరాధారమైన వ్యాఖ్యలతో ఎందుకు గందరగోళం సృష్టిస్తున్నారు? ఒకవేళ ఈసారి టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలవాలంటే విరాట్ కోహ్లీ కచ్చితంగా జట్టులో ఉండి తీరాల్సిందే అని శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు.
ఈ సందర్భంగా భారత జట్టుకు శ్రీకాంత్ చిన్న సలహా కూడా ఇచ్చాడు. 2011లో ఎలాగైతే వరల్డ్ కప్ గెలిచి లిటిల్ మాస్టర్ సచిన్ టెండూల్కర్కు టీమిండియా సభ్యులు మరిచిపోలేని జ్ఞాపకంగా మార్చారో.. ఈ టీ20 ప్రపంచకప్ గెలిచి విరాట్ కోహ్లీకి కూడా అలాగే ఘనంగా వీడ్కోలు ఇస్తే బాగుంటుందని తెలిపాడు. ఈ గౌరవానికి కోహ్లీ అన్ని విధాల అర్హుడని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు.



## ఆ ఆర్సీబీ విన్నర్‌కు టాటా కంపెనీ అరుదైన బహుమతి!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ఆల్రౌండర్, ఎలిమినేటర్ మ్యాచ్ విన్నర్ ఎల్లిస్ పెర్రీకి టాటా సంస్థ అరుదైన బహుమతిని అందజేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో శుక్రవారం జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 5 వికెట్లతో గెలిచి ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్లో ఎల్లిస్ పెర్రీ(50 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్తో 66) సంచలన బ్యాటింగ్తో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించింది. బ్యాటింగ్తో పాటు బౌలింగ్లోనూ ఓ వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఎల్లిస్ పెర్రీకి టాటా సంస్థ వినూత్న బహుమతిని అందజేసింది.
అరుదైన గిఫ్ట్
ఈ లీగ్లో ఆమె కొట్టిన ఓ భారీ సిక్సర్కు టాటా సంస్థకు చెందిన కారు అద్దాలు పగిలాయి. టైటిల్ స్పాన్సర్ అయిన టాటా.. ప్రమోషన్స్లో భాగంగా టాటా పంచ్ కారును ప్రతీ మ్యాచ్కు మైదానంలో ప్రదర్శనకు ఉంచుతోంది. అయితే ఓ మ్యాచ్లో ఎల్లిస్ పెర్రీ కొట్టిన భారీ సిక్సర్కు టాటా పంచ్ కారు ఫ్రంట్ డోర్ గ్లాస్ పగిలిపోయింది. అప్పట్లో ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది.
ఆ పగిలిపోయిన గ్లాస్ను ఫ్రేమ్ కట్టించిన టాటా కంపెనీ.. ఎలిమినేటర్ మ్యాచ్ అనంతరం ప్రత్యేక బహుమతిగా అందజేసింది. నాణ్యత, సేఫ్టీలో టాప్ ర్యాంక్ కలిగిన టాటా కార్ గ్లాస్ను సిక్సర్తో పగలగొట్టిన ఎల్లిస్ పెర్రీపై అప్పట్లో ప్రశంసల జల్లు కురిసింది.
ఏ మ్యాచ్లో అంటే...
యూపీ వారియర్స్తో మార్చి 4న జరిగిన మ్యాచ్లో ఎల్లిస్ పెర్రీ కొట్టిన భారీ సిక్సర్.. నేరుగా టాటా పంచ్ కారు విండోను బలంగా తాకింది. దాంతో కారు అద్దాలు పగిలిపోయాయి. యూపీ వారియర్స్ ఆల్రౌండర్ దీప్తి శర్మ వేసిన 19వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎల్లిస్ పెర్రీ ధాటికి 80 మీటర్ల దూరంలో పడిన బంతి కారు విండోను బద్దలు చేసింది.

## ఐపీఎల్ కామెంటేటర్‌గా ఆసీస్ స్టార్

● కామెంటేటర్‌గా స్టీవ్ స్మిత్ ● మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా సీజన్ ● స్టార్ స్పోర్ట్స్‌తో స్మిత్ ఒప్పందం!



ఈ నెల 22 నుంచి దేశంలో ఐపీఎల్ మేనియా షురూ కానుంది. ఎప్పట్లాగానే హేమాహేమీలైన మాజీ క్రికెటర్లు ఐపీఎల్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ఈసారి వారితో ఆస్ట్రేలియా మాజీ సారథి స్టీవ్ స్మిత్ జత కలవనున్నాడు. మైదానంలో పరుగుల వరద పారించే స్మిత్ ఇంగ్లిష్ కామెంట్రీ బాక్స్ లో ఎలా అలరిస్తాడన్నది ఆసక్తి కలిగిస్తోంది. ఐపీఎల్ కామెంటేటర్ గా వ్యవహరించేందుకు స్మిత్ స్టార్ స్పోర్ట్స్ చానల్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలుస్తోంది. కాగా, ఐపీఎల్-2024 సీజన్ కోసం స్టార్ స్పోర్ట్స్ ఇంగ్లిష్ కామెంటరీ బృందం భారీగానే ఉంది. సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, హర్ష భోగ్లే, బ్రియాన్ లారా, మాథ్యూ హేడెన్, సంజయ్ మంజ్రేకర్, స్టీవ్ స్మిత్, స్టూవర్ట్ బ్రాడ్, డేల్ స్టెయిన్, జాక్ కలిస్, టామ్ మూడీ, జెర్మనోస్, హోవార్డ్, డారెన్ గంగా, రోహన్ గవాస్కర్, ఆరోన్ ఫించ్, రామన్, పాల్ కాలింగ్ వుడ్, మురళీ కార్తీక్, కెవిన్ పీటర్సన్, అంజుమ్ చోప్రా, మైకేల్ క్లార్క్, ఎంబాగ్వా, దీప్ దాస్ గుప్తా, గ్రేమ్ స్వాన్, ఇయాన్ బిషప్, కేటీ, శామ్యూల్ బద్రీ, నిక్ నైట్, సైమన్ కాటిచ్, క్రిస్ మోరిస్, డానీ మోరిసన్ లతో కామెంటేటర్స్ లిస్టు భారీగానే ఉంది.

## హార్దిక్ పాండ్యాను కన్విన్స్ చేయలేదు



గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీతో కొనసాగాలని ఆ జట్టు మాజీ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కన్విన్స్ చేయలేదని హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా తెలిపాడు. ముంబై ఇండియన్స్ కాకుండా మరో ఫ్రాంచైజీకి వెళ్తానంటే ఆ పని చేసేవాళ్లమని, కానీ 5-6 ఏళ్లు తాను ప్రాతినిథ్యం వహించిన ఫ్రాంచైజీకే వెళ్తాననడంతో పోతే పోనీ అనుకున్నామని స్పష్టం చేశాడు.ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో హార్దిక్ పాండ్యాను గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ క్యాష్ ట్రేడింగ్ డీల్ ద్వారా కొనుగోలు చేసింది. జట్టులోకి తీసుకొచ్చిన వెంటనే ఐదు టైటిళ్లు గెలిపించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాను తమ నూతన కెప్టెన్గా ప్రకటించింది. అయితే ముంబై ఇండియన్స్ కోరిన వెంటనే హార్దిక్ పాండ్యాను గుజరాత్ టైటాన్స్ ఇచ్చేయడం అందర్నీ ఆశ్చర్య పరిచింది.
పోతే పోనీ అనుకున్నాం..ఇదే విషయాన్ని ఆ జట్టు హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రాను ప్రశ్నించగా ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. 'గుజరాత్ టైటాన్స్లోనే కొనసాగేలా హార్దిక్ పాండ్యాను నేను కన్విన్స్ చేయలేదు. ముంబై ఇండియన్స్ కాకుండా మరో జట్టుకు వెళ్తే మాత్రం అతన్ని ఆపే ప్రయత్నం చేసేవాడిని. కానీ 5-6 ఏళ్ల పాటు ప్రాతినిథ్యం వహించిన తన పాత ఫ్రాంచైజీకే వెళ్తానని చెప్పడంతో కాదనలేకపోయాను.ఐపీఎల్ కొనసాగుతున్న విధానం ఇది. సాకర్, బాస్కెట్ బాల్ ఫ్రాంచైజీ లీగ్ల సంస్కృతి ఐపీఎల్కు కూడా వచ్చిందని చాలా మంది అంటున్నారు. కాబట్టి ఇలాంటి ట్రేడ్స్ మనం ఇంకా చాలా చూడబోతున్నాం. హార్దిక్ పాండ్యాను గుజరాత్ టైటాన్స్ కచ్చితం మిస్సవుతుంది. అయితే మా జట్టు తరఫున అతనికి బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాం.కెప్టెన్ శుభ్మన్ గిల్ కోసం..మా నూతన సారథి శుభమన్ గిల్ జట్టు ఎలా నడిపిస్తాడో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నా. నేను ఒక్కడినే కాదు యావత్ భారత్.. అతన్ని కెప్టెన్గా చూడాలనుకుంటోంది. మూడు ఫార్మాట్లలో సత్తా చాటగలిగే ఆటగాళ్లలో శుభ్మన్ గిల్ ఒకడు. కాబట్టి అతను కెప్టెన్గా ఎదిగేందుకు ఫ్రాంచైజీ, సపోర్ట్ స్టాఫ్ కావాల్సిన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంది.ఓ వ్యక్తిగా అతను ఎదిగితే.. ముందు ముందు గొప్ప కెప్టెన్ అవుతాడు. గుజరాత్ టైటాన్స్కు ముందు హార్దిక్ పాండ్యాకు కూడా కెప్టెన్సీ చేసిన అనుభవం లేదు. ఈ విషయాన్ని అందరూ గుర్తించుకోవాలి. పూడ్చలేని సమస్య..హార్దిక్ పాండ్యాను భర్తీ చేసే అనుభవాన్ని కొనలేం. మహమ్మద్ షమీ దూరమవడం కూడా మాకు ఇబ్బందే. అయితే ఈ సీజన్ మాకు ఓ గుణపాఠంగా నిలవనుంది. ప్రతీ ఏడాది జట్టులోకి కొత్త ఆటగాళ్లు వస్తూనే ఉన్నారు. జట్టును ముందుకు తీసుకెళ్తున్నారు. హార్దిక్ పాండ్యా, మహమ్మద్ షమీలు లేని లోటును పూడ్చలేం. కానీ మా జట్టులో చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు.ఉమేశ్ యాదవ్.. మళ్లీ మా ఫ్రంట్ లైన్ బౌలర్గా సేవలందించనున్నాడు. 10-12 ఏళ్ల ఐపీఎల్ అనుభవంతో జట్టు పేస్ విభాగాన్ని నడిపించనున్నాడు. ప్రతీ ఏడాది జట్టులోకి కొత్త ఆటగాళ్లు వస్తారు. వారిపై నమ్మకం ఉంచి సన్నదమవ్వడమే మన పని.'అని ఆశిష్ నెహ్రా చెప్పుకొచ్చాడు.

## చెన్నై సూపర్ కింగ్స్‌కు బిగ్ షాక్

### గాయంతో స్టార్ పేసర్ దూరం!

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ మతీశా పతిరణ గాయంతో ఆరంభ మ్యాచ్లకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. అతని గాయం తీవ్రత ఎక్కువగా ఉందని సీఎస్కే వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బంగ్లాదేశ్తో జరిగిన టీ20 సిరీస్లో మతీశా పతిరణ తొడ కండరాల గాయానికి గురయ్యాడు.బౌలింగ్ పూర్తి చేయకుండా మ్యాచ్ మధ్యలోనే వైదొలిగాడు. అతని తొడ కండరాల గాయం నయమవ్వడానికి నాలుగైదు వారాల సమయం పట్టనుందని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. దాంతో చెన్నై సూపర్ కింగ్స్ ఆడే ఆరంభ మ్యాచ్లకు అతను దూరం కానున్నాడు.
19 వికెట్లతో..ఐపీఎల్ 2023 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ విజయంలో పతిరణ కీలక పాత్ర పోషించాడు. 12 మ్యాచ్లు ఆడి 19 వికెట్లు తీశాడు. 'తొడ కండరాల గాయంతో బాధపడుతున్న మతీశా పతిరణ గాయం మరింత తీవ్రమైంది. అతను కోలుకోవడానికి కనీసం ఐదు వారాలు పట్టే అవకాశం ఉంది. దాంతో అతను ఎప్పుడు జట్టులో కలుస్తాడని చెప్పలేకపోతున్నాం.'అని సీఎస్కే వర్గాలు మీడియాకు తెలిపాయి.ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్.. స్టార్ ఓపెనర్ డెవాన్ కాన్వే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. మార్చి 22 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభం కానుండగా.. చెన్నై వేదికగా జరిగే తొలి మ్యాచ్లో ఆర్సీబీతో చెన్నై సూపర్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీసీసీఐ 22 మ్యాచ్ల షెడ్యూల్ను మాత్రమే వెల్లడించింది.

# హద్దులు దాటితే ఊరుకోం

### రాజకీయ పార్టీల ప్రచారంపై ఈసీ వార్నింగ్

న్యూఢిల్లీ... లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. మొత్తం దేశవ్యాప్తంగా 7 దశల్లో పోలింగ్ జరగనుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యయుతంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని, అందరూ ఇందుకు సహకరించాలని కోరారు. ఇదే సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ప్రస్తావించారు. ప్రచారం చేసే సమయంలో రాజకీయ పార్టీలు హద్దులు మీరి ప్రవర్తించొద్దని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. అనవసరంగా ఎవరూ నోరు జారొద్దని స్పష్టం చేశారు. స్టార్ క్యాంపెయినర్ల బాధ్యతలకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే చాలా సార్లు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనని ఉల్లంఘించిన ఘటనలు నమోదయ్యాయని,వాటిని దృష్టిలో పెట్టుకుని మార్గదర్శకాలు జారీ చేస్తున్నట్టు తెలిపారు. కులం, మతం పేరుతో దూషించుకోడంపైనా హెచ్చరించారు. అలాగే వ్యక్తిగత దూషణలకు పాల్పడకూడదని స్పష్టం చేశారు రాజీవ్ కుమార్. మార్గదర్శకాల్లో ఇవి కూడా ప్రస్తావించినట్టు తెలిపారు.

ఇప్పటికే చాలాసార్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు నమోదయ్యాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్గదర్శకాలు జారీ చేస్తున్నాం. రాజకీయ పార్టీలన్నింటినీ అప్రమత్తం చేశాం. స్టార్ క్యాంపెయినర్లు అందరికీ మేం ఇచ్చిన గైడ్లైన్స్ కాపీలని పంపాలని సూచించాం. ప్రచారం చేసే వాళ్లందరికీ ఈ గైడ్లైన్స్ వర్తిస్తాయి. కచ్చితంగా ఆ నిబంధనలు పాటించాలి. గతంలోనూ ఇలా చేసినా రాజకీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు అంత సులభంగా తీసుకోం. నిబంధనలు ఉల్లంఘిస్తే అవసరమైన చర్యలు తీసుకోడానికి ఏ మాత్రం వెనకాడం అని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తేల్చి చెప్పారు.




## ప్రజాస్వామ్య పండుగకు

# నగారా మోగింది

**● మే 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ● నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ● 7 దశలలో లోక్ సభకు పోలింగ్ ● ఏప్రిల్ 19 నుంచి లోక్సభ పోలింగ్ ● ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం**

డిల్లీ: సార్వత్రిక ఎన్నికల కు నగారా మోగింది. లోక్సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం వెల్లడించింది. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్కు మే 13వ తేదీన ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు.

ఏపీ, తెలంగాణలో ఒకే రోజున లోక్సభ పోలింగ్

తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున లోక్సభ ఎన్నికలు నిర్వహించనున్నారు. నాలుగో విడతలో భాగంగా మే 13వ తేదీన ఏపీలోని 25, తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదే రోజున ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్నారు.




**లోక్సభ ఎన్నికలు ఇలా..**

లోక్సభ: తొలి దశ
నోటిఫికేషన్: 20 మార్చి, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: 27 మార్చి
నామినేషన్ల పరిశీలన: 28 మార్చి
ఉపసంహరణకు ఆఖరు తేదీ: 30 మార్చి
పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19

**లోక్సభ : రెండో విడత**
నోటిఫికేషన్: 28 మార్చి, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: ఏప్రిల్ 04
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 5వ తేదీ
ఉపసంహరణకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 8
పోలింగ్ తేదీ: ఏప్రిల్ 26

లోక్సభ: మూడో దశ
నోటిఫికేషన్: ఏప్రిల్ 12, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: ఏప్రిల్ 19
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 20
ఉపసంహరణకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 22
పోలింగ్ తేదీ: మే 7

లోక్సభ: నాలుగో విడత
నోటిఫికేషన్: ఏప్రిల్ 18, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: ఏప్రిల్ 25
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 26
ఉపసంహరణకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 29
**పోలింగ్ తేదీ: మే 13**

**లోక్సభ: ఐదో విడత**
నోటిఫికేషన్: ఏప్రిల్ 26, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: మే 3
నామినేషన్ల పరిశీలన: మే 4
ఉపసంహరణకు ఆఖరు తేదీ: మే 6
పోలింగ్ తేదీ: మే 20

లోక్సభ: ఆరో విడత
నోటిఫికేషన్: ఏప్రిల్ 29, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: మే 6
నామినేషన్ల పరిశీలన: మే 7
ఉపసంహరణకు ఆఖరు తేదీ: మే 9
**పోలింగ్ తేదీ: మే 25**

లోక్సభ: ఏడో విడత
నోటిఫికేషన్: మే 7, 2024
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: మే 14
నామినేషన్ల పరిశీలన: మే 15
ఉపసంహరణకు ఆఖరు తేదీ: మే 17
పోలింగ్ తేదీ: జూన్ 1

## నెలలోనే కోటి దాటిన పీఎం సూర్య ఘర్.. రిజిస్ట్రేషన్లు

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడి



న్యూఢిల్లీ... సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకానికి కేంద్రం ఇటీవల శ్రీకారం చుట్టింది. దీనిద్వారా కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కోసం నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య ఇప్పటికే కోటి దాటిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ఒక నెలలోనే ఈస్థాయి స్పందన లభించిందని, ఇదొక అద్భుతమైన వార్త అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

ఉచిత విద్యుత్ పథకం.. రూఫ్టాప్ సోలార్ కోసం దరఖాస్తు ఇలా..

సూర్య ఘర్ పథకానికి దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు వెల్లువెత్తుతున్నాయి. అస్సాం, బిహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, ఉత్తర్ప్రదేశ్లలో 5 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి అని ప్రధాని మోదీ చెప్పారు. ఈ పథకం విద్యుత్ ఉత్పత్తితోపాటు కరెంటు బిల్లులు గణనీయంగా తగ్గుముఖం పట్టేందుకు దోహదపడుతుంది. ఇటువంటి పర్యావరణహిత చర్యలు.. భూగ్రహంపై జీవన పరిస్థితులు మరింత మెరుగయ్యేందుకు తోడ్పడతాయి అని తెలిపారు. ఇంతవరకు నమోదు చేసుకోనివారూ ముందుకురావాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.


## మళ్లీ పుతిన్కే దేశ పగ్గాలంటున్న విశ్లేషకులు

**● మూడు రోజుల పాటు అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ**
**● ఆదివారం వరకు కొనసాగనున్న ఓటింగ్**



మాస్కో: రష్యాలో మూడు రోజుల అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఆదివారం వరకు ఓటింగ్ కొనసాగుతుంది. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. పేరుకు ఈ ఎన్నికల్లో పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు బరిలో ఉన్నా.. ఐదోసారి క్రెమ్లిన్ పగ్గాలను ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేపట్టడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు. ఈ సారి రష్యాలోనే కాకుండా.. ఉక్రెయిన్లోని ఆక్రమించిన భూభాగాల్లోనూ మాస్కో ఎన్నికలను నిర్వహిస్తోంది. మొత్తం 11.2 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా అధికారంలో కొనసాగుతున్న 71 ఏళ్ల పుతిన్ ఈసారి నెగ్గితే 2030 వరకు అధ్యక్ష పదవిలో ఉంటారు. ఈ ఎన్నికల్లో పుతిన్కు ప్రత్యర్థులుగా ముగ్గురు అభ్యర్థులనే ఆ దేశ ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్స్కీ, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాదిస్లావ్ దవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోలోయ్ ఖరితోనోవ్ పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ క్రెమ్లిన్ అనుకూలురే అని తెలుస్తోంది.రష్యా ఎన్నికలు కేరళలోనూ జరుగుతున్నాయి. ఆ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరుల కోసం తిరువనంతపురంలోని రష్యన్ హౌస్లో పోలింగ్ కేంద్రం ఏర్పాటైంది.'

## బీజేపీలో చేరిన బాలీవుడ్ గాయని అనురాధ పాడ్వాల్



డిల్లీ: ప్రముఖ బాలీవుడ్ గాయని అనురాధ పౌడ్వాల్ శనివారం దిల్లీలో భారతీయ జనతా పార్టీ(భాజపా)లో చేరారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మం తో గాఢమైన అనుబంధం ఉన్న ప్రభుత్వంలో చేరడం సంతోషంగా ఉందని, భాజపాలో చేరడం తన అదృష్టమని పేర్కొన్నారు. రానున్న లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు అధిష్టానం నాకు ఎలాంటి సలహా ఇస్తారో తెలియదు. వారు చెప్పినట్లుగా నడుచుకుంటానని తెలిపారు. మధ్యప్రదేశ్కు చెందిన భాజపా రాజ్యసభ సభ్యుడు అజయ్ ప్రతాప్ సింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం అనురాధ భాజపాలో చేరారు. 1954లో కర్ణాటకలోని కార్వార్లో జన్మించిన అనురాధ 1973లో 19 సంవత్సరాల వయసులో అమితాబ్ బచ్చన్, జయప్రద నటించిన అభిమాన్ చిత్రంతో సంగీత ప్రపంచంలోకి అడుగు పెట్టారు. ఆషికీ, దిల్ హై కీ మంత నహీ, బేటా చిత్రాలకు ఆమె ఫిల్మ్ఫేర్ అవార్డులు అందుకున్నారు. ఐదు దశాబ్దాల పాటు సాగిన కెరీర్లో గుజరాతీ, హిందీ, కన్నడ, మరాఠీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఒరియా, అస్సామీ, పంజాబీ, భోజ్పురి, నేపాలీ భాషలతో సహా 9,000 పాటలు, 1,500లకు పైగా భజనలను ఆమె స్వరపరిచారు.

2016లో అనురాధ సూర్యోదయ్ ఫౌండేషన్ను స్థాపించారు. దీనిద్వారా ఆమె పేద ప్రజలకు వైద్యసదుపాయాలు అందించారు. ఆమె చేసిన కృషికి గుర్తింపుగా 2011లో మదర్ థెరిసా అవార్డు, 2017లో పద్మశ్రీ అవార్డు ఆమెను వరించాయి.

# కంటోన్మెంట్ ఉప ఎన్నికకూ షెడ్యూల్

### తాను పోటీ చేస్తానన్న లాస్య నందిత సోదరి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందింత సోదరి నివేదిత తెలిపారు. మార్చి 16వ తేదీ అభిమానులు, కార్యకర్తల సమావేశం తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. తన తండ్రిని, సోదరిని గెలిపించినట్లే తనని కూడా ఆశీర్వదించాలని కోరారు. నాన్న సాయన్నకు మద్దతుగా నిలిచిన ప్రజలు లాస్య నందితను సైతం భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. అయితే దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మన యువ లీడర్ ను కోల్పోయామన్నారు. అయితే ఉప ఎన్నిల బరిలో తాను నిల్చోవాలని స్థానిక లీడర్లు, ప్రజలు కోరుతున్నారన్నారు. వాళ్లందరి మద్దతుతో తాను ఈ ఉప ఎన్నిల్లో పోటీ చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ను త్వరలో ఇదే విషయమై కలుస్తామన్నారు.

ఫిబ్రవరి 23న హైదరాబాద్లోని అవుటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. దీంతో లోక్ సభ ఎన్నికలతో పాటుగా కంటోన్మెంట్ కు ఈసీ ఉప ఎన్నిక నిర్వహించనుంది. బీఆర్ఎస్ నివేదితకి టికెట్ ఇస్తుందా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రాలేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1994 నుంచి 2018 వరకు మధ్యలో 2009 ఎన్నికలు మినగా.. మిగిలిన ఐదు సార్లు ఎమ్మెల్యేగా జి సాయన్న విజయం ఢంకా మోగించారు. 1994, 99, 2004 ఎన్నికల్లో టీడీపీ తరవున బరిలో దిగిన సాయన్న హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసి.. రికార్డు సృష్టించారు. ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా 2014లో టీడీపీ తరవున బరిలోకి దిగి గెలుపొందారు. ఆ తర్వాత బీఆర్ఎస్లో చేరిన సాయన్న.. 2018లోనూ తన విజయ పరంపరను కొనసాగించారు. అయితే.. అనారోగ్య కారణాలతో సాయన్న 2023, ఫిబ్రవరి 19న హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సాయన్న మృతి త్వరాత.. ఆయన వారసత్వాన్ని కొనసాగించాలని స్థానిక నేతలు, అభిమానుల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ అధిష్ఠానం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కుమార్తె లాస్య నందితకు టికెట్ ఇచ్చింది. బీటెక్ చదివిన లాస్యనందిత.. గెలిచి తన తండ్రి పేరును నిలబెట్టారు. అయితే.. ఎమ్మెల్యేగా గెలిచి మూడు నెలలు గడవకముందే.. ఘోర రోడ్డు ప్రమాదంలో.. అత్యంత విషాదకరంగా లాస్యనందిత తుదిశ్వాస విడిచారు. దీంతో.. ఇప్పుడు తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించేందుకు దివంగత నేత సాయన్న ఇంకో కుమార్తె, లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.



## ఎంపీ ఎన్నికలకు

# మోగిన నగారా

**● తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు ఎన్నికలు**
**● కంటోన్మెంట్ బై ఎలక్షన్ సైతం**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. లోక్ సభతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం వెల్లడించింది. దేశంలో మొత్తం 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికల జరగనున్నాయి. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలతో పాటు ఒక అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఇటీవల సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందగా ఆ స్థానం ఖాళీ అయ్యింది. ఆ స్థానానికి మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఫలితాలు వెలువరిస్తారు. ఏపీ, తెలంగాణలో నాలుగో విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. లోక్ సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున లోక్ సభ ఎన్నికల పోలింగ్ (మే 13) జరగనుండగా.. అదే రోజు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించనున్నారు.

**ముఖ్యమైన తేదీలివే**

ఎన్నికల నోటిఫికేషన్ – ఏప్రిల్ 18
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ – ఏప్రిల్ 25
నామినేషన్ల పరిశీలన – ఏప్రిల్ 26
ఉపసంహరణకు ఆఖరు తేదీ – ఏప్రిల్ 29
పోలింగ్ తేదీ – మే 13
ఎన్నికల కౌంటింగ్ – జూన్ 4న ఉంటుందని ఎన్నికల సంఘం పేర్కొంది.



## కవిత కేసు, అరెస్ట్తో మాకు ఎలాంటి సంబంధం లేదు

కవిత కేసు, అరెస్ట్తో తమకు ఎలాంటి సంబంధం లేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మద్యం కేసును ఈడీ ఏడాది కాలంగా దర్యాప్తు చేస్తోందన్నారు. ఢిల్లీ ప్రభుత్వంలోని పెద్దలపై కూడా ఆరోపణలు వచ్చాయని, ఆ రాష్ట్ర కేబినెట్ మంత్రి ఒకరు కూడా జైల్లో ఉన్నారని గుర్తు చేశారు. మద్యం కేసుతో కవితకు సంబంధం ఉందా? లేదా? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. కోర్టులో కవిత తన వాదనలు వినిపించుకోవచ్చునని... నేరం చేయకుంటే శిక్ష పడదన్నారు. ఆమె నేరం చేసి ఉంటే కనుక శిక్ష పడుతుందన్నారు. తప్పు చేయకుంటే భయమెందుకో చెప్పాలన్నారు.

బీఆర్ఎస్ తన తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న అవినీతిపై కూడా విచారణ జరుగుతోందన్నారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీలను విస్మరించిందని మండిపడ్డారు.

జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్కు రాజ్యాంగ హోదా అప్పుడు ఎందుకు ఇవ్వలేదో రాహుల్ గాంధీ చెప్పాలని నిలదీశారు.

కాంగ్రెస్ హయాంలో కులగణన ఎందుకు చేపట్టలేదు? అని నిలదీశారు. మోదీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని... ఎవరూ ఆపలేరన్నారు.

మోదీ విజయాలను కాంగ్రెస్ సహించలేకపోతోందన్నారు.

## కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు

# మోడీ ప్రభంజనమే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో మోడీ ప్రభంజనం వీస్తుందని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఈటెల రాజేందర్ అన్నారు. అనాదిగా ఈ రాష్ట్రంలో బీజేపీకి పుట్టినిల్లు కూకట్ పల్లి.


చెక్కుచెదరని కార్యకర్తలు ఉన్నారని,మల్కాజిగిరిలో నిన్న జరిగిన నరేంద్రమోదీ ర్యాలీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ లో మోదీ ప్రభంజనానికి నిదర్శనం. ఈ దఫా మోదీగారు ప్రధాని కావాలని ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నా మన్నారు. ఇంకా కష్టపడితే మిగతావి కూడా గెలవగలము అనే భావన వ్యక్తం అమిత్ షా గారు వ్యక్తం చేశారో నిన్నటి ర్యాలీలో అది ప్రస్ఫుటం అయ్యిందని అన్నారు. కుటుంబ సభ్యులతో చిన్న పిల్లలతో పాటు ప్రజలు నిన్న హాజరై వారు చూపిన స్పందన మోదీ గారి పట్ల ఉన్న ప్రేమ, విశ్వాసం, అభిమానానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ గడ్డ మీద మొదటి ఎన్నికల శంఖారావం మల్కాజ్ గిరి గడ్డ మీదనే మొదలైంది. ఇక్కడ ఎగిరే జండా కాషాయ జెండా గెలిచేది బీజేపీనని అన్నారు. 7 స్థానాల్లో బిఆర్ఎస్ గెలిచినా ప్రజలు వారి ఊసే ఎత్తడం లేదు.


కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు.ఓటు వేయడం ఎందుకు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ వందలకొట్లు ఖర్చు పెట్టే నాయకుడి కోసం వెతుకుతున్నారు. ఎన్నిచేసిన కాంగ్రెస్ చెల్లుబాటు కాదు. బిఆర్ఎస్ ను ఆదరించే పరిస్థితి లేదన్నారు. కార్యకర్తలకు నా విజ్ఞప్తి ఒక్కటే మన మీద ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పూర్తి స్థాయిలో ఓట్ల రూపంలో మలచుకోవడంలో నిమగ్నం కావాలని, బేదభావాలు లేకుండా, వైషమ్యాలు లేకుండా కలిసిమెలిసి పార్టీని గెలిపించాలని సంకల్పంతో పనిచేయాలన్నారు. 36 లక్షల ఓటర్లను నేను కలిసే అవకాశం ఉండే అవకాశం లేదు. కార్యకర్తలే కథానాయకులు అయి ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ రాకుండా పనిచేయాలి అని కోరారు. నరేంద్ర మోడీ సహకారంతో మీకు సేవచేసే అవకాశం కల్పించాలని కోరుతున్నాను అని ఈటల రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో కూకట్ పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్కు గడ్డుకాలం

**● కాంగ్రెస్, బీజేపీ వైపు నేతల చూపు ● కవిత అరెస్ట్తో మరో షాక్**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గ్రేటర్లో బీఆర్ఎస్ గడ్డుకాలం ఎదుర్కొంటోంది. పార్లమెంటు ఎన్నికల వేళ పార్టీకి చెందిన కీలక నేతలు అధికార కాంగ్రెస్, బీజేపీవైపు చూస్తున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్లోకి వెళ్లగా.. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు అధికార పార్టీకి టచ్లోకి వెళ్లారు. వీరి బాటలో మరికొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేయడంతో మరోషాక్ తగిలింది. ఎన్నికల నోటిఫికేషన్కు ఒకరోజు ముందు జరిగిన అనూహ్యపరిణామంతో బీఆర్ఎస్ నేతలు కంగుతిన్నారు. ఈ పరిణామాలన్నీ పార్టీని తీవ్ర కలవర పెడుతున్నాయి.హైదరాబాద్ సిటీ: లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రేటర్లోని పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో ఒక్క సీటు కూడా దక్కించుకోని కాంగ్రెస్ లోక్సభస్థానాలను దక్కించుకోవడానికి పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పార్టీలో చేరేందుకు ఆసక్తి ఉన్న ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, కీలక నేతలను చేర్చుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కానీ వారిని మర్యాదపూర్వకంగా కలిసే వరకే సీఎం పరిమితం చేశారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటే గతంలో బీఆర్ఎస్ అవలంభించిన విధానాన్ని అనుసరించినట్లవుతుందని చేరికలకు చెక్ పెట్టారు. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్లో కీలకంగా ఉండి నగర తొలి మేయర్గా వ్యవహరించిన బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా, తమ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలన్నా అధికార పార్టీలో ఉండడమే ఉత్తమని పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు భావిస్తున్నారు. అందుకోసం సీఎం రేవంత్రెడ్డి, లేదంటే ఢిల్లీలోని కాంగ్రెస్ అగ్ర నేతలను కలుస్తున్నారు. సీఎం రేవంత్రెడ్డిని ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిశారు. ఇటీవల ఎల్బీనగర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్రెడ్డి సీఎంను మరోసారి ప్రత్యేకంగా కలుస్తానంటూ సభా వేదిక ద్వారా ప్రకటించారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి కలిశారు. ఇలా పలువురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్రెడ్డితో టచ్లోకి వెళ్లారు. నగరానికి చెందిన కీలక ప్రజా ప్రతినిధి సైతం సీఎం రేవంత్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన సన్నిహితులతో ఆయన తమది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమేనని అన్నట్లు తెలిసింది. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంలో నగరానికి చెందిన అదే సామాజిక వర్గానికి చెందిన ఓ ఎమ్మెల్యే సీఎంను కలిసి తన మనసులోని మాటను చెప్పుకోవాలనుకున్నట్లు సమాచారం. సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గం పరిధిలోని మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. గోషామహల్ బీఆర్ఎస్ ఇన్చార్జిగా ఉన్న నందకిషోర్ వ్యాస్ కాంగ్రెస్ లో చేరేందుకు పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాస్రావు, మాజీ కార్పొరేటర్ ఎడ్ల హరిబాబుయాదవ్ సైతం కాంగ్రెస్లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. డివిజన్లు, బస్తీల వారీగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను చేర్చుకునే పనిలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్రెడ్డి, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అనిల్కుమార్ యాదవ్ నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ లో చేరేందుకు పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఆసక్తి కనబరుస్తున్నారని రోహిన్రెడ్డి తెలిపారు.





# మొన్న పొత్తు.. నిన్న సీట్లు

## నేడు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు రిజైన్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః మొన్న పొత్తు.. నిన్న సీట్లు.. నేడు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు రిజైన్ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు మనో వేగంగా మారిపోతున్నాయి. ఈపార్టీ నుంచి ఆ పార్టీకి.. ఆ పార్టీ నుంచి ఈపార్టీకి జంపింగ్ లు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడ్డాక ఇవి ఇంకెంతగా మారుతాయో ఎవరూ చెప్పలేని పరిస్థితి. లోక్ సభ ఎన్నికలు అయ్యాక కూడా జంపిగ్ లు కొనసాగే పరిస్థితి ఉందని తెలుస్తోంది. అయితే, వీటి మధ్యనే మరో ఆసక్తికర పరిణామం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ట్వీట్ చేశారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని అందులో పేర్కొన్నారు. అందుకు బీఎస్పీని వీడడం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. అటు పొత్తు పొడవగానే.. సరిగ్గా వారం పదిరోజుల కిందట బీఆర్ఎస్–బీఎస్పీ మధ్యన లోక్ సభ ఎన్నికలకు పొత్తు కుదిరింది. దీనిపై పలు వర్గాల నుంచి విమర్శలు కూడా వచ్చాయి. కొందరు ఈ పొత్తును స్వాగతించారు కూడా. ఇక శుక్రవారం బీఎస్పీకి నాగర్ కర్నూల్, హైదరాబాద్ లోక్ సభ సీట్లను కేటాయించింది బీఆర్ఎస్. అయితే, ఈలోగానే ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయడం గమనార్హం. మరోవైపు బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఆయన రాజకీయ భవిష్యత్తు గురించి ఏదో ఒక నిర్ణయం ప్రకటించే అవకాశముంది. ఇరు పార్టీల పొత్తు (బీఆర్ఎస్–బీఎస్పీ)లో ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాలని నమ్మాను. అది నేను నమ్మిన ధర్మం. మా పొత్తు బయటకు వెల్లడైన వెంటనే బీజేపీ దానిని భగ్నం చేయాలని విశ్వ ప్రయత్నాలు (ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో సహా) చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నడుమ

# నలిగింది తెలంగాణ

**● కేంద్రంలో బీజేపీ మూడోసారి గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారు ● నాగర్ కర్నూలు సభలో ప్రధాని మోడీ**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కేంద్రంలో వరుసగా మూడోసారి భాజపా గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయి. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసు[రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలు అని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవు. ఆ పార్టీ గరీబీ హఠావో అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైంది. మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. దేశంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది బీజేపీయేనని ప్రధాని మోదీ అన్నారు. 'బీజేపీని గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం రాత్రి, పగలూ పని చేస్తాను. మా పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపిస్తే కాంగ్రెస్ ఆటలు ఇక సాగవు. కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసింది. బీజేపీకి పూర్తి మెజార్టీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు వచ్చింది. నేను నిరంతరం ప్రజల కోసమే పని చేస్తున్నా. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయ నిర్మాణం వంటివి కొన్ని ఉదాహరణలు.' అని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ధి పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగింది. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్న పీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు.



### ప్రజలు తీర్పు ఇచ్చేశారు

ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే దేశ ప్రజలు తీర్పు ఇచ్చేశారని.. మూడోసారి ప్రధాని మోదీయేనని నిర్ణయించారని అన్నారు. 'మల్కాజిగిరిలో శుక్రవారం జన ప్రవాహాన్ని చూశాను. యువకులు, మహిళలు, వృద్ధులు ఇలా చాలా మంది రోడ్లపై నిల్చుని బీజేపీకి మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై ప్రజల వ్యతిరేకతను చూశాను. మళ్లీ బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. గత పదేళ్లలో కేంద్ర పథకాలు తెలంగాణ ప్రజలకు చేరకుండా అవినీతి, అబద్ధాల బీఆర్ఎస్, కాంగ్రెస్ అడ్డుకున్నాయి. కాంగ్రెస్ వారు గిరిజన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఓడించాలని చూశారు. తెలంగాణలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రస్తుత డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెట్టి అవమానించారు. ఇక్కడ ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే తెలంగాణ ప్రజల ఆకాంక్ష నాకు ఢిల్లీలో తెలుస్తుంది. ఈసారి బీజేపీకి రెండంకెల ఎంపీ సీట్లివ్వండి.' అని మోదీ పిలుపునిచ్చారు

## ధాన్యం తాజా టెండర్లతో

# రూ.1,110.51 కోట్ల లాభం

**● పౌర సరఫరాల శాఖకు ఫాయిదా ● మెట్రిక్ టన్నుకు రూ.3 వేలకుపైగా తక్కువకే కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం యత్నం ● ప్రజా ప్రభుత్వం చొరవతో భారీగా రాబడి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఏడాది క్రితం అకాల వర్షాలతో తడిచిన ధాన్యం విక్రయాల్లో పౌరసరఫరాల శాఖకు రూ.వెయ్యి కోట్లకుపైగా నష్టం వాటిల్లేలా గత ప్రభుత్వం ప్రయత్నించింది. మెట్రిక్ టన్నుకు రూ.3 వేలకుపైగా తక్కువకు టెండర్ కట్టబెట్టినా కొనుగోలుదారులు ఆ మొత్తం కూడా చెల్లించేందుకు ఇష్టపడలేదు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ టెండర్లను రద్దు చేశారు. తాజాగా పిలిచిన టెండర్లలో గతం కన్నా ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.3 వేలు అదనంగా టెండర్లు దాఖలయ్యాయి. ఈ లెక్కన పౌరస రఫరాల శాఖకు రూ.1,110.51 కోట్లు అదనంగా సమకూరనుంది. కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) ప్రకారం మెట్రిక్ టన్ను ధాన్యం ధర రూ.20,600. గత ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచి మెట్రిక్ టన్నుకు రూ.17,015.19కు టెండర్లు ఖరారు చేశారు. ఆ లెక్కన 34.59 లక్షల మెట్రిక్ టన్నులకు పౌరసరఫరాల శాఖకు రూ.5,885.55 కోట్లు రావల్సి ఉంది. ఎమ్మెస్పీ ప్రకా రం చూస్తే రూ.1,239.99 కోట్లు శాఖ నష్టపోయే పరిస్థితి. అంత తక్కువకే టెండర్లు దక్కించుకున్న కొనుగోలుదారులు ఆమొత్తం చెల్లించేందుకూ ముందు కు రాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాత టెండర్లు రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలిచారు. తాజా టెండర్లలో మెట్రిక్ టన్నుకు రూ.20, 225.67కు టెండర్ దాఖలైంది. పాత టెండర్తో పోలిస్తే ఇది ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.3,210.48 అదనం. ఈ లెక్కన మొత్తం 34.59 లక్షల మెట్రిక్ టన్నులకు తాజా టెండర్ ప్రకారం రూ.6,996.06 కోట్లు రాబడి సమ కూర నుంది. పాత టెండర్ల రాబడితో పోలిస్తే ఇది రూ.1,110.51 కోట్లు అదనం.



# కవితకు బిగ్ షాక్

**● 7రోజుల కస్టడీకి ఈడీ గ్రీన్ సిగ్నల్ ● ఈడీ తరపున వాదనలు వినిపించిన ఎన్ కె మట్టా, జోసెబ్ హుస్సేన్ ● కవిత తరపున విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే.. వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా.. శుక్రవారం నాడు కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం.. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. ఇవాళ ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును వెలువరించింది.

కాగా..ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన ఎమ్మెల్సీ కవితకు సంబంధించి వరుస ట్విస్ట్‌లు చోటుచేసుకుంటున్నాయి. నిన్న హైద్రాబాద్‌లో అరెస్ట్ చేసి ఢిల్లీకి తీసుకెళ్లిన ఈడీ అధికారులు.. శనివారం ఉదయం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. కవిత కేసుకు సంబంధించిన వాదనలు విన్న సీబీఐ స్పెషల్ జడ్జ్ ఎం.కె నాగ్ పాల్ తదుపరి విచారణ మధ్యాహ్నానికి వాయిదా వేశారు. లంచ్ బ్రేక్ తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. కవిత తరువున విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు వినిపించగా.. ఈడీ తరువున ఎన్. కె మట్టా, జోసెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. సాయంత్రం 4.30 గంటలకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత నిందితురాలిగా ఉన్నారని, ఆమెను తదుపరి విచారణ కోసం ఈడీ కస్టడీకి ఇవ్వాలని అధికారులు కోరారు. మరోవైపు కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె తరవు లాయర్లు వాదనలు వినిపించారు. ఈ అరెస్ట్ అక్రమమని, రిమాండ్ కు ఇవ్వొద్దని న్యాయవాదులు కోరారు.కవితను అధికార దుర్వినియోగంతో అరెస్ట్ చేశారని.. సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టు( )లో ఇచ్చిన మాట ఉల్లంఘించారన్నారు. తదుపరి విచారణ జరిగే వరకూ ఎలాంటి చర్యలు తీసుకోబోమని చెప్పి, ఉల్లంఘించారన్నారు. మహిళను ఈడీ కోర్టుకు పిలవడానికి సంబంధించి కవిత ఫైల్ చేసిన కేసు పెండింగ్‌లో ఉందన్నారు. ఓపెన్ కోర్టులో ఇచ్చిన స్టేట్మెంట్‌కు అధికారులు కట్టుబడి లేరని కవిత తరువు న్యాయవాదులు వాదించారు

## విధ్వంసకర పాలన నుంచి ప్రజా పాలనలోకి

# వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలకు శ్రీకారం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః విధ్వంసకర పాలన నుంచి ప్రజా పాలనలోకి వచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ, గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతూ లక్ష్యం దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శుక్రవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటవ తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన శక్తినంత కూడగట్టుకుంటూ ఒక్కో అడుగు వేసుకుంటూ విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను శరవేగంగా అమలు చేస్తూ వంద రోజుల్లోనే 5గ్యారెంటీలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

# వంద రోజుల పాలనకు రెఫరెండం

**● పార్లమెంట్ ఎన్నికలను ప్రజా తీర్పుగా భావిస్తాం ● హామీలను అన్ని నెరవేరుస్తాం ● రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు ● నిత్యం జనంతోనే మమేకం ● పదేళ్లు అధికారంలో ఉంటా ● కేంద్రంతో మంచి సంబంధాలు ● కవిత అరెస్టు ఒక డ్రామా ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:100 రోజుల పరిపాలన నాకు పూర్తి సంతృప్తినిచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.వందరోజుల్లో ప్రతి నిమిషం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేసాం అన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు.గత పాలనలో చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతూ ముందుకు వెళుతున్నామన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందు ముందు ఇంకా బాధ్యతతో అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని,ఆరు గ్యారంటీలను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు.మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేసి మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది.నిరుద్యోగులకు ఒక విశ్వాసం కల్పించే ప్రయత్నం చేశాం.ప్రతీ నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకున్నాం.ప్రజా భవన్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం... సమస్యలు పరిష్కరిస్తున్నాం.సచివాలయం నిషేధిత ప్రదేశంలా గత ప్రభుత్వం వ్యవహరించింది.కానీ మేం సచివాలయంలోకి అందరికీ ప్రవేశం కల్పించే స్వేచ్ఛ ఇచ్చాం.మేం పాలకులం కాదు.. ప్రజా సేవకులం అని ప్రజలకు తేల్చి చెప్పాం.ప్రజా సంఘాలతో ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు స్వీకరించాం.ఈ ప్రభుత్వంలో అందరినీ భాగస్వాములను చేస్తున్నాం.మార్పు మొదలైంది.. మార్పు జరుగుతోంది అని ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నాం.విభజన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటున్నాం.తెలంగాణ హక్కుల సాధన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలుస్తున్నాం.రాష్ట్రానికి రావాల్సిన నిధులపై సంప్రదింపులు జరుపుతున్నాంఅని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.కేంద్రంతో, పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగిస్తున్నామని,జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించుకున్నామన్నారు.తెలంగాణ అభివృద్ధికి మా మంత్రులు, ఎమ్మెల్యేలు కష్టపడి పని చేస్తున్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధికి వైబ్రాంట్ తెలంగాణ–2050 మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం.లిక్కర్ స్కామ్ వ్యవహారం టీవీ సీరియల్ ఎపిసోడ్స్ లా సాగుతోంది.ఎన్నికల నోటిఫికేషన్ కు 24 గంటల ముందు కవితను అరెస్టు చేశారు.కవిత అరెస్టు ఎన్నికల స్టంట్.సానుభూతితో బీఆరెస్.. అరెస్టు చర్యలతో బీజేపీ ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయి.కవితను అరెస్టు చేసే సమయంలో కేసీఆర్ అక్కడకు రాకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?ఇప్పటి వరకు కేసీఆర్ అరెస్టును ఖండిచలేదు... ప్రజలకు వివరణ ఇవ్వలేదు.కేసీఆర్ మౌనం దేనికి సంకేతంనిన్న ఈడీ.. మోడీ కలిసే రాష్ట్రానికి వచ్చారు..రాజకీయంగా కాంగ్రెస్ ను దెబ్బతీయడానికే బీఆరెస్, బీజేపీ డ్రామాలు.డ్రామాలు కట్టిపెట్టి మోదీ తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి.

విభజన హామీలు ఎందుకు నెరవేర్చలేదో.. మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఇవ్వలేదో చెప్పాలి.చెప్పుకోవడానికి ఏమీ లేకనే బీజేపీ అరెస్ట్ డ్రామాకు తెర తీసింది.కాంగ్రెస్ ను దొంగ దెబ్బ తీయడానికి బీఆరెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం ఇది.

వీరిద్దరి నాటకాన్ని తెలంగాణ సమాజం గమనించాలి.

అరెస్టు విషయంలో కేసీఆర్, మోదీ మౌనం వెనక వ్యూహం ఏమిటి?



మా ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేయడం మోదీ స్థాయికి తగదు.తెలంగాణను అవమానించిన మోదీకి తెలంగాణ అనే పదం పలకడానికి కూడా అర్హత లేదు.పదేళ్ల కేసీఆర్ అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పగలరా?కాళేశ్వరంపై మేం జ్యుడీషియల్ విచారణ చేయిస్తున్నాం.విచారణ నివేదికల ఆధారంగా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటాం.మా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు... అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరినీ వదలం.ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తే.. వాళ్లు నిద్ర లేచేలోగా పక్కన ఎవరూ ఉండరు.మీరు పడగొట్టాలని అనుకుంటే.. నిలబెట్టేందుకు మా ప్రయత్నం మేం చేస్తాం.పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయం.నలభై ఏళ్ల రాజకీయ అనుభం ఉన్న కేసీఆర్.. నల్లగొండ సభలో ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు సమర్ధించుకుంటారా?కేసీఆర్ అహంకారం ఇంకా తగ్గలేదు.పార్లమెంట్ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరెండంఅని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## కవిత అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం : బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. సీబీఐ, ఈడీ బీజేపీ జేబు సంస్థలుగా మారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులను బనాయించి, పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. న్యాయం స్థానంలో తేల్చుకుంటామని బీజేపీ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడతామని హెచ్చరించారు. అంబర్పేట్ అలికేఫ్ చౌరస్తా లో భారీ నిరసన తెలిపారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు, ఉద్యమ నాయకులు,డివిజన్ ప్రసిడెంట్స్, సినియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు మహిళా కార్యకర్తలు అత్యధికం గా పాల్గొని బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మహిళల గొంతు నొక్కొద్దు

**● వారికి సరైన ప్రాతినిథ్యం కల్పించినప్పుడే మహిళా బిల్లుకు సార్థకత ● బీసీ మహిళలకు సబ్- కోటా ఇవ్వాలి ● రాజ్యాధికారంలో వాటా కల్పించాలి ● బీసీ మహిళా సంఘం సమావేశంలో ఆర్.కృష్ణయ్య డిమాండ్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సెల్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణ మహిళా చైర్మన్ మట్టా జయంత్ గౌడ్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ వచ్చిన మహిళలతో నిర్వహించిన సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జరాభా ప్రకారం- సబ్-కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికి మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లుల గురించి గెంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాలు. గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి.లంటి చిన్న చూపా? బి.సి సల్ కోటా గురించి. అసెంబ్లీ లో మొక్కుబడిగా నిర్మాణం చేసి చేతులు దులువుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగం ఉన్న బి.సి మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు.

మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా- ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని కోరాడు రాజకీయ రిజర్వేషన్ల ను పడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రాలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలకు రక్షణ



కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిపేద చట్టం అత్యాదాన నిరోధక చట్టం. నిర్బయ చట్టం బాల్య వివాహాల నిరోధక చట్టం. దేశ చట్టం లాంటి 19 చట్టాలు వచ్చినపటికి వారి పై అత్యాధారాలు తగ్గలేదు. పురుశాదిక్యత తగ్గలేదు మహిళల రక్షణ కోసం మరిన్ని చట్టాలు తవలసిన అవసరం ఉందన్నారు.

మహిళలను చైతన్యం చెయాలి. అధికారంలో వాటా ఇవ్వాలని కృష్ణయ్య కోరారు. మద్యపాన నిషేధం అమలు చేయడానికి అభ్యంతరాలు ఏమిటని ప్రశ్నించారు. మహిళా సంఘాల పార్టీలు ప్రజా సంఘాలు మద్యపాన నిషేధం విదించాలని పెద్ద ఎత్తున ఉద్యమించాలని కృష్ణయ్య పిలువునిచ్చారు.నియామకంతెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గండేటి విజయ్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్బంగా కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. పార్టీకి మాజీ ఎమ్మెల్సీ గుడ్ బై?

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు వరుసగా గులాబీ పార్టీని వీడుతుడటం కలవరానికి గురిచేస్తోంది. నిన్నటికి నిన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరగా... తాజాగా మరో మాజీ ఎమ్మెల్సీ కూడా పార్టీకి గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ తెరా చిన్నప రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలోకి వెళ్లే ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం. నిన్నటి వరకు నల్లగొండ ఎంపీ టిక్కెట్‌ను తెరా చిన్నప రెడ్డి ఆశించారు. అయితే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ దూరంగా ఉండాలని తెరా చిన్నప రెడ్డి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి మాజీ ఎమ్మెల్సీ టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. అయితే ఇప్పటికే నల్గొండ ఎంపీ అభ్యర్థిగా సైదిరెడ్డిని బీజేపీ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. సైదిరెడ్డికి టికెట్ వద్దని నల్గొండ బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెరా చిన్నప రెడ్డి పార్టీలో చేరితే టికెట్ మార్చి ఆయనకు ఇచ్చే ఛాన్స్ ఉందా అనేది ఆసక్తికర అంశంగా మారింది.

# అంగరంగ వైభవంగా వెంకటేష్ కుమార్తె వివాహం

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి కుమార్తె హవ్య వాహిని, డాక్టర్ నిషాంత్ మార్చి 15, 2024 వివాహ బంధంతో ఒక్కటయ్యారు. శ్రీమతి రాజేశ్వరి దివంగత శ్రీ దగ్గుబాటి రామానాయుడు, శ్రీమతి ఉషాదేవి దివంగత శ్రీ గంగవరపు వెంకట సుబ్బారెడ్డి ఆశీస్సులతో హవ్య వాహిని, డాక్టర్ నిషాంత్ ల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ వివాహ వేడుకలో కుటుంబసభ్యులు, వధూవరుల స్నేహితులు, తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఆనందోత్సాహాలతో కూడిన సంగీత్, పెళ్లి కూతురు ఫంక్షన్స్ తో సెలబ్రెషన్స్ ప్రారంభమయ్యాయి. వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హవ్య వాహిని వెంకటేష్ దగ్గుబాటి నీరజల కుమార్తె. నిషాంత్, డాక్టర్ పాతూరి వెంకట రామారావు అరుణల కుమారుడు.



## మార్చి18న సరిపోదా శనివారం నెక్స్ట్ షెడ్యూల్

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. 'అంటే సుందరానికీ' చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కనిపించగా, ఈ చిత్రంలో మునుపెన్నడూ లేని యాక్షన్-ప్యాక్డ్ క్యారెక్టర్లో ఆశ్చర్యపరచబోతున్నారు. డివివి ఎంటర్టైన్మెంట్స్లో డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్తో భారీ కాన్వాస్తో ఈ ప్రాజెక్ట్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం నెక్స్ట షూటింగ్ షెడ్యూల్ మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. హీరో నానితో పాటు ఇతరతారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ లో పవర్ ప్యాక్డ్ యాక్షన్ సీన్స్ పాటు కొన్ని కీలక సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. ఈ యాక్షన్ సీన్స్ సినిమాలో హైలెట్గా వుండబోతున్నాయి. ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథా నాయిక. సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రా నికి మురళి జి డీవోపీగా పని చేస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.



## విశాల్ రత్నం కోసం మాస్ బీట్ ఇచ్చిన దేవీ శ్రీ

మాస్ యాక్షన్ హీరో, పురుచ్చి దళపతి విశాల్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్లో విశాల్కు మంచి డిమాండ్ ఉంటుంది. విశాల్ అంటే అందరికీ యాక్షన్ చిత్రాలు గుర్తుకు వస్తాయి. అలాంటిది యాక్షన్ డైరెక్టర్ హరితో విశాల్ మూవీ అంటే యాక్షన్ మూవీ లవర్స్కు ఇక పండుగే. దానికి తగ్గట్టుగానే రత్నం అనే మూవీ ఫుల్ యాక్షన్ మూవీగా రాబోతోంది. జీ స్టుడియోస్తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం అనే సినిమాను



నిర్మిస్తున్నారు. రత్నం చిత్రానికి హరి డైరెక్టర్గా, కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కో-ప్రొడ్యుసర్. ఈ మూవీలో విశాల్ హీరోగా, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ను అందిస్తున్నారు. రత్నం ఫస్ట్ షాట్ టీజర్, పాటలు ఇలా ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే పాటను రిలీజ్ చేశారు. కాలేజ్లో విద్యార్థుల మధ్య రిలీజ్ చేసిన ఈ పాట ఇప్పుడు వైరల్ అవుతోంది. పాటను రిలీజ్ చేసిన అనంతరం విశాల్ మాట్లాడుతూ.. ఇలా కాలేజ్లో మా పాటను విడుదల చేయడం ఆనందంగా ఉంది. డోంట్ వర్రీ మచ్చి.. ఎగ్జామ్స్ కోసం డోంట్ వర్రీ మచ్చి.. కష్టాలు వస్తుంటాయ్ పోతుంటాయ్.. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు. ప్రతీ హీరోకి దేవీ శ్రీ ప్రసాద్ అదిరిపోయే పాట ఒకటి ఇస్తాడు. నాకు కూడా అలాంటి పాటను ఇవ్వమని అడిగాను. హరి నా జీవితాన్ని చూసి ఈ పాటను రాయించాడా? అని అనిపిస్తుంది అని అన్నారు.

## ఎమోషనల్ థ్రిల్లర్ ఆరంభం

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా నుంచి ఇవాళ ఫస్ట్ లిరికల్ సాంగ్ 'అమాయకంగా..' రిలీజ్ చేశారు. సింజిత్ యెర్రమిల్లి సంగీతాన్ని అందించిన ఈ పాటకు శ్రీకాంత్ అల్లవు లిరిక్స్ రాశారు. ఇటీవల అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ శివాని నాగరం ఈ పాటను పాడటం విశేషం. 'అమాయకంగా హడావుడేమి లేక..తార చేరుకుందా ఇలా. అయోమయంగా తలాడించులాగ, నేల మారు తుందే ఎలా..కాలానికే కొత్త రంగు వూసే, మాయతార సొంతమేగా, హాయి సంతకాలు చేసేనా..' అంటూ లవ్ ఫీల్ తో బ్యూటిఫుల్ కంపోజిషన్ తో సాగుతుందీ పాట. ఈ పాటకు శివాని నాగరం వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరంభం సినిమా ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.



## పతంగ్ లో హే.. హలో.. నమస్తే.. సాంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్తో పాటు వంశీ పూజిత్ ప్రముఖ తారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని హే హలో.. నమస్తే హైదరాబాద్కు స్వాగతం అంటూ కొనసాగే లిరికల్ వీడియో సాంగ్ను ఇటీవల విడుదల చేశారు. ఈ సాంగ్కు అందరి నుండి మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హీరో వంశీ పూజిత్ మాట్లాడుతూ అందరం కొత్తవాళ్లం నటించిన చిత్రమిది.





## విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ షూటింగ్ కంప్లీట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకుంది. మూవీ టీమ్ గుమ్మడికాయ కొట్టేశారు. ఫ్యామిలీ స్టార్ షూట్ కంప్లీట్ అని చెబుతూ మేకర్స్ ఒక వీడియో రిలీజ్ చేశారు. అందులో మృణాల్, విజయ్, పరశురామ్ పెట్ల ఒకరినొకరు అఫెక్షన్ తో హగ్ చేసుకుంటున్న క్లిప్ ఉంది. విజయ్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్గా నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను హోల్ సమ్ ఎంటర్ టైనర్గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన లిరికల్ సాంగ్స్, టీజర్ కు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. ఫ్యామిలీ స్టార్ సమ్మర్ బ్లాక్ బస్టర్ గ్యారంటీ అనే నమ్మకం ఈ పాజిటివ్ వైబ్స్ తో ఏర్పడుతోంది.

## లవ్ గురు చూశాక మీ జీవితాల్లోని మహిళల్ని అర్థం చేసుకుంటారు -విజయ్ ఆంటోనీ



వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్లో నటిస్తున్న సినిమా లవ్ గురు. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్గా నటి స్తోంది. లవ్ గురు సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శ కత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను రంజాన్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 11న విడుదల చేయబోతున్నారు. ఇవాళ లవ్ గురు సినిమా ప్రెస్ మీట్ను హైదరాబాద్ లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ దాదాపు 95 శాతం మం దికి లవ్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. ముఖ్యంగా అబ్బాయిలకు. గర్ల్సను హ్యాండిల్ చేయడం అనేది అబ్బాయిలకు పెద్ద సమస్య. ఈ లవ్ గురు సినిమా చూస్తే గర్ల్సను ఎలా హ్యాండిల్ చేయాలో తెలుస్తుంది. నేనే లవ్ గురులా ఆ పరిష్కారాలు చెబుతాను. ఈ సినిమాలో లీలా అనే అమ్మాయితో నేను ఎన్నో ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తుంటాను. ఆ సమస్యలను ఎలా ఎదుర్కొన్నాను అనేది ఫన్నీగా దర్శకుడు వినాయక్ సినిమాలో చూపించాడు. ఏప్రిల్ 11న రంజాన్ సందర్భంగా తెలుగు స్టేట్స్లో సుమారు 500 నుంచి 600 థియేటర్స్ లో లవ్ గురు సినిమాను విడుదల చేయబోతున్నాం. నేను ఇప్పటిదాకా 12-13 సినిమాలు చేస్తే వాటిలో 8-9 సినిమాలకు భాష్యశ్రీ గారు వర్క్ చేశారు. బిచ్చగాడు సినిమా నుంచి ఆయన నాతో ట్రావెల్ చేస్తున్నారు. కథలోని సందర్భాన్ని మరింత అందంగా రాస్తారు. హీరోయిన్ మృణాళిని రవి తన క్యారెక్టర్ను బాగా అర్థం చేసుకుని ఆకట్టుకునేలా పర్ ఫార్మ్ చేసింది. ఏడాది పాటు టైమ్ తీసుకుని మా డైరెక్టర్ మంచి స్క్రిప్ట్ ఇచ్చారు. అంతే బాగా తెరకెక్కించారు.

## మార్చి 20న ఆయ్

ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ 2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం. 9గా రూపొందుతోన్న చిత్రం ఆయ్. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్టైనర్ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రీసెంట్గా టైటిల్ రివీల్కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవటమే కాకుండా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ను రాబట్టుకుంది.. అలాగే ఫస్ట్ లుక్కి కూడా మంచి స్పందన వచ్చింది. ప్రమోషన్స్లో మరింత వేగాన్ని పెంచుతూ తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి మార్చి 20, ఉదయం 11గంటలకు సూఫియానా అనే తొలి లిరికల్ సాంగ్ను విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించిన హిలేరియస్ కాన్సెప్ట్ వీడియోను శనివారం విడుదల చేశారు. లిరికల్ సాంగ్కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియోను గమనిస్తే.. హిలేరియస్గా ఆద్యంతం నవ్విస్తోంది. నార్నే నితిన్, నయన్ సారిక డబ్బింగ్ స్టూడియోలో కలుసుకోవటం.. తొలి పాటను విడుదల చేయా లని అనుకోగానే తను పాడుతానంటూ నయన్ సారిక సూఫి యానా.. పాటను పాడ టం హీరో, మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిర్యాల సహా అక్కడున్న మిగతా టీమ్ మెంబర్స్ దానికి భయపడటం.. అక్కడ ఇబ్బంది పడుతున్న టీమ్ హావభావాలకు జత చేసిన మీమ్స్ ఈ కాన్సెప్ట్ వీడియోను మరింత హిలేరి యస్గా మార్చింది.



## రజాకార్కి, నా పాత్రకు ఇంత గొప్పగా ప్రశంసలు దక్కడం చాలా ఆనందంగా వుంది

చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రజలే సాయుధులై కదన రంగంలోకి దూకి చేసిన పోరాటం.. ఇప్పటికీ సజీవం. అలాంటి కథను రజాకార్ రూపంలో భావోద్వేగభరితంగా తెరపై చూపించిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన ఆనందాన్ని ఇచ్చింది. ఈ చిత్రంలో నా పాత్రకు వస్తున్న ఆదరణ చాలా సంతోషాన్ని ఇచ్చింది" అన్నారు నటి అనుశ్రీ. బాబీ సింహా, మకరంద్ దేశ్ పాండే, అనుశ్రీ, అన సూయా, ప్రేమ, ప్రధాన పాత్రలో, యాట సత్యనారాయణ దర్శకత్వంలో, గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం 'రజాకార్. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో ఇందులో కీలక పాత్ర పోషించిన అనుశ్రీ చిత్ర విశేషాలని పంచుకున్నారు. ముందుకు రజాకార్' చిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరి స్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. రజాకార్' ఈ నేల కథ. సినిమాకి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. సిని మా చూసిన ప్రేక్షకులు చాలా ఎమోషనల్ అవుతున్నారు. సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకుల కళ్ళలో దేశభక్తి కనిపిం చింది. వందేమా తరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలు థియేటర్స్ లో మార్మోగడం చూసినప్పుడు ఇలాంటి సినిమాలో భాగం కావడం ఆనందంగా అనిపించింది. ఇంతమంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకుడు యాట సత్యనారాయణగారిని నిర్మాత గూడూరు నారాయణరెడ్డిగారికి ధన్యవాదాలు. నేను బెంగళూరులో కాలేజ్ చదివాను. అక్కడే థియేటర్స్ గ్రూప్లో కూడా ఒక సభ్యురాలిగా వున్నాను. అక్కడే నటనపై ఆసక్తి పెరిగింది. విభిన్న పాత్రలలో నటించడం, ఆ పాత్రలలో లీనం అవ్వడం నాకు చాలా నచ్చింది. కాలేజ్ పూర్తయిన తర్వాత నేను సివిల్స్కి చదవాలని నాన్నగారు కోరుకున్నారు. దాదాపు మూడేళ్ళు చదువుల్లోనే వున్నాను. అయితే నటిని కావాలనే కోరిక బలంగా వుండేది. ఆ కలని నెరవేర్చడం కోసం హైదరాబాద్ వచ్చాను. ఇక్కడ థియేటర్స్ వర్క్ షాప్స్ చేశాను. ఈ సినిమాలో పాత్ర కోసం దర్శకుడిని సంప్రదించాను. అప్పుడు ఆయన నిజాం భార్యగా నటించే పాత్ర కోసం వెదుకుతున్నారు. ఆ పాత్రకు నేను సరిపో తానని భావించారు. ఇందులో నిజాం భార్యగా కనిపించా. చాలా బలమైన అదే సమయంలో సున్నితమైన పాత్ర ఇది. వాస్తవ పరిస్థితులని నిజాంకు తెలియజేసే ఆ పాత్ర. 'రజాకార్'లో నటించడం చాలా గొప్ప అనుభవం. చాలా మంది ప్రముఖ నటులతో కలసి పని చేసే అవకాశం వుంది. బాబీ సింహ, రాజ్ అర్జున్ తో పాటు మకరంద్ దేశ్ పాండే లాంటి అద్భుతమైన యాక్టర్తో స్క్రీన్ పంచుడవడం గొప్ప అనుభూతి. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.



## గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మే 17న విడుదల

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన వైవిధ్యమైన పాత్రలు మరియు మాస్ పాత్రలతో తెలుగు సినీ ప్రేమికులలో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. ఎంతో ప్రతిభగల ఈ కథానా యకుడు ఇటీవల 'గామి'తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఇప్పుడు ఆయన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే మరో వైవిధ్యమైన సినిమాతో అలరిం చడానికి సిద్ధమవుతు న్నారు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించ బడినం దున, ఈ చిత్రాన్ని 2024 మే 17న వేసవి సెలవులకు ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణ యించింది. ఈ చిత్రంలో అందాల నటి నేహా శెట్టి కథా నాయికగా నటిస్తుండగా, ప్రతిభగల నటి అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు. 1960లలో గోదావరి జిల్లాలలో చీకటి ప్రపంచంలో సామాన్యుడి నుంచి అసామా న్యుడిగా ఎదిగిన హింసాత్మక పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తు న్నారు. ఇప్పటికే ఆయన స్వరపరిచిన ఆల్బమ్ నుండి విడుదలైన "సుట్టంలా సూసి" మెలోడీ సాంగ్ విశేషంగా ఆకట్టు కుంది. ఈ పాట యూట్యూబ్లో 48 మిలియన్ కి పైగా వ్యూస్ సాధించి, సినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగేలా చేసింది.



## తులసీవనం అందరికీ కనెక్ట్ అవుతుంది



క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ సమర్పణలో అక్షయ్, ఐశ్వర్య, వెంకటేష్ కాకమాను, విష్ణు ప్రధాన పాత్రలో అనిల్ రెడ్డి దర్శకత్వం వహించిన న్యూ ఏజ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'తులసీవనం'. ఈటీవ్ విన్ ఓటీటీ వేదికగా మార్చి 21 నుంచి ప్రసారం కానున్న నేపథ్యంలో యూనిట్ గ్రాండ్ గా ట్రైలర్ లాంచ్ ని చేసింది. "జనరల్గా మైండ్కి క్రియేటివ్ థాట్స్ వస్తాయి కదా .. అవి ఇట్ల అనగానే అట్ల జరిగిపోతాయి' అంటూ తులసి( అక్షయ్) డైలాగ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఫ్యామిలీ, ఫ్రెండ్షిప్, లవ్ ఎలిమెంట్స్ చాలా ఫ్రెష్ గా నేచురల్ గా అలరించాయి. స్ట్రీట్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు నవ్వులుపంచాయి. అక్షయ్, ఐశ్వర్య, విష్ణు తమ కామిక్ టైమింగ్ తో కడుపుబ్బానవ్వించారు. దర్శకుడు అనిల్ రెడ్డి న్యూ ఏజ్ కంటెంట్ ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. స్మరన్ నేపథ్య సంగీతం ఫన్ని మరింత ఎలివేట్ చేయగా, ప్రేమ్ సాగర్ కెమరాపనితనం బ్రిలియంట్గా వుంది. స్టార్ ఎడిటర్ రవితేజ గిరిజాల ఎడిటింగ్ గ్రిప్పింగ్గా వుంది. మొత్తానికి ట్రైలర్ తుల సీవనం పై చాలా క్యూరియాసిటీని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. అనిల్, తులసి పెళ్లి చూపులు నుంచి నాకు సహాయ దర్శకులుగా వున్నారు. మాది విడదీయలేని ఓ అనుబంధం (నవ్వుతూ).


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.